సాక్షి 24|7
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 3-1-2018



8, 9 లో

ఆట షురూ..



భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా

పమేలా సత్పతి

...వివరాలు 2లో

నేటి నుంచి సీపీఎం జిల్లా మహాసభలు -2లో


కొత్తగూడెంలో భవన నిర్మాణ ప్రణాళిక ఇలా..

అనుమతి తీసుకున్న భవనాలు **19,145**

వ్యాపార నిమిత్తం నిర్మాణాలు **3,460**

అనుమతిచ్చే అంతస్తులు **02**

అక్రమ నిర్మాణాలపై కేసులు **21**



కొత్తగూడెంలో జీ- ప్లస్ 2కు అదనంగా నిర్మిస్తున్న భవనాలు

కొత్తగూడెం పట్టణం వ్యూ

ప్రణాళికలు!

కొత్తగూడెం టౌన్‌ప్లానింగ్ విభాగం అస్తవ్యస్తం

సాక్షి, కొత్తగూడెం:

జిల్లా కేంద్రం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగం అస్తవ్యస్తంగా తయారైంది. ఇందుకు తగినట్లుగానే అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ అనుమతులు ఇచ్చే విషయంలో అనేక కొర్రీలు పెట్టే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమ నిర్మాణాల విషయంలో మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. కాసులిస్తే చాలు అక్రమాన్ని సక్రమంగా చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జీ- ప్లస్ 2 అనగా

- మిగతా 2లో..



ఆస్తిత్వ రక్షణ

ఇక గ్రామ పంచాయతీ ఆస్తుల లెక్క పక్కా

జియో ట్యాగింగ్ కదలిక చకచకా

చుంచుపల్లి: గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో నిక్షిప్తం కాబోతున్నాయి. ఇంతకాలం లెక్కాపత్రం లేకుండా, పట్టింపు కానరాకుండా అస్తవ్యస్తంగా మారిన విధానానికి స్వస్తి పలికే సరికొత్త ప్రక్రియ కార్యరూపం దాల్చబోతోంది. నిధులు పక్కదారి పట్టి, ఆస్తులు మాయమై, అన్యాక్రాంతమై ఆర్థికంగా పంచాయతీలు అస్తిత్వం కోల్పోయే పరిస్థితి రాకుండా పకడ్బందీ ప్రణాళికతో కసరత్తు జరుగుతోంది. కేంద్రం విడుదల చేస్తున్న నిధుల విషయంలో పారదర్శకతను పాటించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా 'నేషనల్ అసెట్ డైరెక్టరీ' (ఎన్ఏడీ) సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ యాప్ ద్వారా గ్రామ పంచాయతీల ఆస్తుల పూర్తి వివరాలను దేశంలో ఎక్కడి నుంచైనా సులువుగా తెలుసుకునే వీలుంటుంది. దీని ద్వారా ఆయా పంచాయతీల పరిధిలో గల వివిధ రకాల ఆస్తుల

- మిగతా 2లో..

11 లో

మినీ FOCUS

అందని ద్రాక్ష!

'సీతారామ' భూ సేకరణ పూర్తి చేయండి

16లో

కలెక్టర్‌తో వీసీలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రణా‘లుకలు’..!

మొదటి పేజీ తరువాయి

గ్రౌండ్‌ఫ్లోర్‌తో కలుపుకుని మరో రెండు ఫ్లోర్లు మాత్రమే నిర్మించేందుకు అవకాశం ఉంది. పార్కింగ్ కోసం నిర్మించే సిల్ట్‌తో కలిపి 4 ఫ్లోర్లు నిర్మించుకోవచ్చు. భవన నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అనుమతి నిమిత్తం భూమి, నిర్మించే భవనం ఎత్తును బట్టి చార్జీలు వసూలు చేస్తారు. 300 గజాలలోపు స్థలంలో భవనాల నిర్మాణాలకు కొత్తగూడెం టీపీఓ అనుమతులి స్తారు. అంతకు మించిన స్థలంలో అయితే వరంగల్ నుంచి అనుమతులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు పట్టణంలో 19,145 భవనాలు అనుమతులు తీసుకుని నిర్మించినవి ఉండగా, వీటిల్లో 3,460 భవనాలను వ్యాపార నిమిత్తం నిర్మించారు. గత నాలుగు నెలల కాలంలో జీ– ప్లస్ 2 నిర్మాణానికై ఆరుగురు దరఖాస్తులు చేసుకున్నారు. భవన నిర్మాణం కోసం టౌన్‌ప్లానింగ్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే, విచారణ జరిపి నెలరోజుల సమయంలో అనుమతులిస్తారు. అయితే అనుమతులు తీసుకుని జీ– ప్లస్ 2 కన్నా ఎక్కువ అంతస్తులు నిర్మిస్తున్న భవనాల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. అయితే మున్సిపాలిటీ లెక్కల ప్రకారం మాత్రం గత మూడేళ్ల కాలంలో 20 మాత్రమే పెద్ద భవనాల నిర్మాణం జరిగినట్లు చెబుతున్నారు. జీ ప్లస్ 2కి మించి భవన నిర్మాణాలు చేస్తున్న 9మందిపై మూడేళ్ల కాలంలో కేసులు నమోదుచేయగా, కోర్టులో నడుస్తున్నాయి. మరో 12 మందిపై కేసులు నమోదు చేయగా, కోర్టుకు పంపాల్సి ఉంది. అయితే అనుమతులు తీసుకున్నదానికన్నా ఎక్కువ అంతస్తుల్లో నిర్మించే భవనాల సంఖ్య మూడు రెట్లు అధికంగా ఉంటోంది. పైగా కొత్తగూడెం పట్టణంలో గతంలో, ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న అనేక భవనాలకు ఫైర్ సేఫ్టీలు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. కనీస ప్రమాణాలు పాటించకున్నా పర్యవేక్షణ చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జరిమానాల విషయంలో అలసత్వం..

టౌన్ ప్లానింగ్ ఉల్లంఘనల విషయంలో కఠినంగా వ్యవహరించాలని మున్సిపల్ శాఖ సంచాలకురాలు శ్రీదేవి గత నెల 13న ఆదేశించారు. అక్రమంగా నిర్మించిన భవనాలపై భారీగా మున్సిపల్ చట్టాల ప్రకారం జరిమానాలు విధించాలని సూచించారు. జరిమానాలకు సంబంధించిన వివరాలు ప్రతి నెల 10వ తేదీలోగా పంపాలని సూచించారు. కాగా జరిమానా కట్టిన భవనాలను రెగ్యులర్‌గా పరిగణించరాదని, వాటిపై ఎలాంటి హక్కులు రావని నోటీసుల్లో పేర్కొనాలని వివరించారు. ఇక అక్రమ నిర్మాణాలకు సంబంధించి మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించిన సందర్భంలో కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చుకుంటుండడంతో గతంలో బిల్డింగ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. దీనిని హైదరాబాద్‌లో అమలు చేస్తున్నారు. ఇకపై అన్ని మున్సిపాలిటీలకు విస్తరించాలని మున్సిపల్ శాఖ ఆలోచన చేస్తోంది.

నిబంధనల ప్రకారమే అనుమతి..

కొత్తగూడెం మున్సిపాలిటీలో జరిగే పెద్ద భవన సముదాయాలకు నిబంధనల ప్రకారమే అనుమతులిస్తున్నాం. అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేశాం. మున్సిపాలిటీ పరిధిలో కేవలం జీ ప్లస్ 2 భవన సముదాయం నిర్మాణం చేసుకునే అవకాశం మాత్రమే ఉంది. అంతకు మించి ఫ్లోర్లు నిర్మిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నాం.

– సురేష్, టౌన్ ప్లానింగ్ అధికారి, కొత్తగూడెం మున్సిపాలిటీ

నేటి నుంచి సీపీఎం జిల్లా మహాసభలు

భద్రాచలంటౌన్: సీపీఎం జిల్లా మహాసభలు బుధవారం నుంచి భద్రాచలం పట్టణంలో ప్రారంభం కానున్నాయి. జిల్లాల పునర్విభజనతో ఖమ్మం నుంచి వీడి ఏర్పడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరిట జరిగే ప్రథమ సభలు ఇవే. 2019 ఎన్నికలకు దిశానిర్దేశం జరగనుంది. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, అధ్యక్షుడు డాక్టర్ జీవీవీ.సుదర్శన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఏజే.రమేష్, కోశాధికారి బి.వెంకటరెడ్డి వివరాలు తెలిపారు. అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో రెండు రోజుల పాటు జరిగే మహాసభలకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, బి.వెంకట్, జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్యతో పాటు పలువురు రాష్ట్ర నాయకులు హాజరు కానున్నట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్న ఐదువందల మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 10గంటలకు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి జెండా ఆవిష్కరణ చేస్తారని, సాయంత్రం 5గంటల నుంచి వీధి నాటికలు, ధూంధాం కార్యక్రమాలు, ప్రజానాట్య మండలి కళాకారులచే ప్రదర్శనలు ఉంటాయని వివరించారు.



వీధి నాటకోత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సున్నం రాజయ్య

నేటి నుంచి కాకా టీ20మ్యాచ్‌లు

నాలుగు జిల్లాల నుంచి హాజరుకానున్న జట్లు

సూపర్‌బజార్(కొత్తగూడెం): పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో మూడురోజులపాటు క్రికెట్ సందడి నెలకొననుంది. జి.వెంకటస్వామి (కాకా) మెమోరియల్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న టీ20 క్రికెట్ మ్యాచ్‌ల్లో భాగంగా ఈనెల 3వ తేదీ నుంచి 5వ తేదీవరకు మూడురోజులపాటు కొత్తగూడెంలో లీగల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు చెందిన జట్లు ఈ మ్యాచ్‌ల్లో పాల్గొననున్నాయి. 3వ తేదీన ఉదయం 9 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం – సూర్యాపేట, మధ్యాహ్నం 12:30 గంటలకు ఖమ్మం, మహబూబాబాద్, 4వ తేదీ ఉదయం 9 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం – మహబూబాబాద్, 12.30 గంటలకు ఖమ్మం – సూర్యపేట, 5వ తేదీన ఉదయం 9 గంటలకు సూర్యాపేట – మహబూబాబాద్, 12:30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం – ఖమ్మం జట్ల మధ్య పోటీలు జరగనున్నాయి. విజేత జట్టు వరంగల్ టీంతో ఈనెల 9, 10వ తేదీల్లో సిద్దిపేటలో జరిగే సెమీఫైనల్స్ మ్యాచ్‌లో పాల్గొన నుంది. ఈ మేరకు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చేకూరి వెంకటేశ్వరరావు తెలిపారు.



బౌలింగ్ పిచ్‌ను సిద్ధం చేస్తూ..

భద్రాచలం సబ్ కలెక్టర్‌గా పమేలా సత్పతి

సాక్షి, కొత్తగూడెం: భద్రాచలం సబ్ కలెక్టర్‌గా ఐఏఎస్ 2015 బ్యాచ్‌కు చెందిన పమేలా సత్పతిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎస్పీ.సింగ్ మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ప్రస్తుతం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా గ్రూప్–1 అధికారి అయిన శివనారాయణరెడ్డి ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం ఐఏఎస్ కేడర్‌కు చెందిన భరత్ గుప్తా భద్రాచలం సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. అనంతరం సుమారు రెండేళ్లపాటు సబ్ కలెక్టర్ పోస్టు ఖాళీగా ఉండగా అప్పట్లో భద్రాచలం ఐటీడీఏ పీఓగా పనిచేసిన ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్‌గా ఏడాది కాలం పనిచేశారు. జిల్లాల విభజన అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్‌గా గ్రూప్–1 అధికారి అయిన శివనారాయణరెడ్డిని నియమించగా, తాజాగా ఐఏఎస్ కేడర్‌కు చెందిన పమేలా సత్పతిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇక్కడ ఐటీడీఏ పీఓగా సైతం ఐఏఎస్ అధికారి ఉండాల్సి ఉండగా, ఆ ఇన్‌చార్జ్ బాధ్యతలు సైతం సబ్‌కలెక్టర్‌గా నియమితులైన పమేలా సత్పతికి అప్పగించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.



‘ఆస్తి’త్వ రక్షణ

చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం

మొదటి పేజీ తరువాయి

వివరాలను అంతర్జాలంలో పొందపరచనున్నారు. వీటి ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోయే రోజుల్లో నిధుల కేటాయింపులు జరపనున్నట్లు తెలుస్తోంది. దీని విషయంలో గతంలోనే ఒక దఫా పంచాయతీ అధికారులకు శిక్షణ సైతం ఇచ్చారు.

205 పంచాయతీలకు చాన్స్..

జిల్లా వ్యాప్తంగా 205 గ్రామ పంచాయతీలున్నాయి. 1,321 ఆవాస గ్రామాలు ఉన్నాయి. జిల్లాలోని 205 గ్రామ పంచాయతీల్లో 86 పంచాయతీలకు మాత్రమే ప్రస్తుతం కార్యదర్శులున్నారు. జిల్లాలోని వివిధ పంచాయతీల పరిధిలో కోట్ల రూపాయల విలువచేసే పలు రకాల ఆస్తులు ఉన్నా వాటిని పరిపాలిస్తున్న పాలకవర్గాలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. కొందరు తమవి కావనే భావనలో ఉండడంతో ఆస్తులకు రక్షణ కరువైంది. ఉపాధిహామీ పథకం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, ఇతర శాఖల ద్వారా పెద్ద ఎత్తున ఫండ్స్ కేటాయిస్తున్నా పంచాయతీలు అనుకున్నంతగా అభివృద్ధిలోకి రావట్లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ జియో ట్యాగింగ్ విధానంతో ఆస్తులకు భద్రత ఏర్పడే అవకాశాలున్నాయి.

వివరాల నమోదు ఇలా..

ఆండ్రాయిడ్ మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి ‘ఎమ్ అసెట్ లైవ్’ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. పంచాయతీలకు ఇచ్చిన యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లతో లాగిన్ అయ్యాక ఆస్తులను జియో ట్యాగింగ్ విధానం ద్వారా పొందుపరుస్తారు. కార్యదర్శులు ఎన్‌ఏడీ పేజీని తెరిచి పంచాయతీలకు చెందిన 17రకాల ఆస్తుల వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీల భవనాల పరిస్థితులు, శ్మశానవాటికలు, పాఠశాలలు, బ్యాంకు భవనాలు, విద్యుత్ స్తంభాల వివరాలు, సెల్ నెట్‌వర్క్ టవర్లు, సీసీ రోడ్లు, తాగునీటి ట్యాంకులు తదితర ఆస్తులకు చెందిన ఫొటోలను యాప్‌లో పొందుపరుస్తారు. దీని వల్ల పంచాయతీ ఆస్తులు ఆక్రమణలకు గురైనా, వివిధ పనులను మళ్లీమళ్లీ చేసినా దేశంలో ఎక్కడి నుంచైనా ఇట్టే తెలుసుకునే అవకాశం కలుగుతుంది. జిల్లాలో త్వరలో చేపట్టబోయే ఈ జియో ట్యాగింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు పంచాయతీల పరిధిలో ఆస్తుల అనుసంధానానికి రంగం సిద్ధం చేస్తున్నారు.

భద్రత ఏర్పడుతుంది..

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మూలంగా గ్రామ పంచాయతీల ఆస్తులకు మరింత భద్రత చేకూరే అవకాశముంది. అన్ని పంచాయతీలకు చెందిన ఆస్తుల వివరాలు సైతం తెలిసే ఆస్కారం ఉంటుంది. ఈ జియో ట్యాగింగ్ ద్వారా పంచాయతీల ఆస్తులు ఆక్రమణలకు గురికావు. ఈ నిర్ణయం వల్ల ఎంతో మేలు జరుగుతుంది.

– ఆర్.ఆశాలత, జిల్లా పంచాయతీ అధికారి



రేపు సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

సూపర్‌బజార్(కొత్తగూడెం): కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ ఈనెల 4న ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహీధర్ మంగళవారం తెలిపారు. ఎంపికలో అండర్–10, 12, 14 బాలబాలికలకు 60మీ, 80, 100, 200, 400, 600 మీటర్ల పరుగుపందెం, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్ అంశాల్లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన వారిని ఈనెల 8, 9వ తేదీల్లో హైదరాబాద్ జీఎంసీ బాలయోగి అథ్లెటిక్ స్టేడియంలో జరిగే రాష్ట్ర సబ్‌జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలకు పంపుతామని తెలిపారు. మరిన్ని వివరాలకు శివకుమార్, పీఈటీ, గౌతం మోడల్‌స్కూల్ 7013220869 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నలుగురి మృతి

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతిచెందారు. రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు, విద్యుదాఘాతంతో ఒకరు, కాలిన గాయాలతో ఒకరు ప్రాణాలొదిలారు.

రోడ్డు ప్రమాద క్షతగాత్రుడు...


ముత్తయ్య మృతదేహం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం గ్రామంలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం మృతిచెందాడు. అశ్వారావుపేట వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న కారు, మార్గ మధ్యలో గల కిష్టారం గ్రామం వద్ద రిక్షాను ఢీకొంది. రిక్షాపై వెళ్తున్న పానెం వెంకటేశ్వరరావు, ముత్తయ్య తీవ్రంగా గాయపడ్డారు. చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి చెందిన టి.ముత్తయ్య(35), ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో సోమవారం అర్ధరాత్రి మృతిచెందాడు. సత్తుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ ప్రమాదంలో యువకుడు..

ఖమ్మంక్రైం: నూతన సంవత్సరం మొదటి రోజున ఖమ్మంలో బైక్ ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు... నగరంలోని మామిళ్లగూడెం ప్రాంతానికి చెందిన అభిరామ్(20), స్థానిక మెడికల్ షాపులో పనిచేస్తున్నాడు. టిఫిన్ కోసం సోమవారం రాత్రి బైక్‌పై బయటకు వెళ్లాడు. ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్దనున్న గోడను అతడి బైక్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆయన ఆస్పత్రిలో మంగళవారం మృతిచెందాడు. అతని బంధువు రాజేష్ ఫిర్యాదుతో టూటౌన్ సీఐ రాజిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఒకరు...


భద్రు మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబీకులు

చంద్రుగొండ: వన్య ప్రాణులను వేటాడేందుకు అమర్చిన విద్యుత్ తీగలకు ఓ వేటగాడు బలయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని పోకలగూడెం గ్రామంలోని చిన్నపాటి రైతు బాదావత్ భద్రు(53), అప్పుడప్పుడు వన్య ప్రాణుల వేటకు వెళుతున్నాడు. సోమవారం రాత్రి కూడా గ్రామంలోని మరో ముగ్గురితో కలిసి సమీపంలోని అటవీ ప్రాంతంలో వేటకు వెళ్లాడు. వంకనెంబర్ చెరువు, రాతిగుట్ట సమీపంలోగల విద్యుత్ లైన్‌కు తీగలు అమర్చారు. తెల్లవారుజామున ఇవే తీగల్లో ఒకటి ప్రమాదవశాత్తు తగలడంతో భద్రు అక్కడికక్కడే మృతిచెందాడు. అతనితోపాటు వెళ్లిన ముగ్గురు వేటగాళ్లు పరారయ్యారు. భద్రు మృతదేహాన్ని గ్రామంలోకి గ్రామస్తులు తీసుకొచ్చారు. ప్రమాద స్థలాన్ని ఎస్‌ఐ కడారి ప్రసాద్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. భద్రుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ఒకరికి తీవ్ర గాయాలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గంగారం గ్రామంలో ఆటో, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన కావాసి అర్జున్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రిలో 108 సిబ్బంది చేర్పించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

కాలిన గాయాలతో వృద్ధురాలు


పార్వతి మృతదేహం

దమ్మపేట: కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న వృద్ధురాలు సోమవారం రాత్రి మృతిచెందింది. ఎస్‌ఐ జలకం ప్రవీణ్ తెలిపిన వివరాలు.. మండలంలోని నాగుపల్లికి చెందిన పులిచర్ల పార్వతి(80), డిసెంబర్ 20వ తేదీ తెల్లవారుజామున ఇంట్లో కుంపటి వెలిగించి చలికాగుతోంది. ఆమె చీరకు నిప్పు అంటుకోవంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబీకులు మంటలను ఆర్పి సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఆమె సోమవారం రాత్రి మృతిచెందింది. ఆమె కుమారుడు సత్యన్నారాయణ ఫిర్యాదుతో కేసును ఎస్‌ఐ ప్రవీణ్ దర్యాప్తు చేస్తున్నారు.

‘పనికొచ్చే మందులను విసిరేశారు..!’

అదొక ప్రభుత్వ వైద్యశాల. కాలం తీరిన మందులు కొన్ని అక్కడ పేరుకుపోయాయి. వాటిని కాల్చేశారు. కాలం చెల్లని మందులు కొన్ని అక్కడున్నాయి. అక్కడి వైద్య సిబ్బంది మాత్రం.. ‘‘ఎవరో కావాలనే ఇలా పడేశారు’’ అని ఆరోపిస్తున్నారు.


కాలం చెల్లిన మందులను ఇలా తగలబెట్టారు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం సబ్ సెంటర్‌లో మంగళవారం ఇది జరిగింది. కాలం చెల్లిన మందులతో పాటు ఎక్స్‌పైరీ తేదీ 2018, 2019 వరకు ఉన్న మందులను కూడా అక్కడి సిబ్బంది విసిరేశారు. పేరా సిట్‌మాల్, సెలైన్ బాటిల్స్, సిరప్స్, ఇంజక్షన్లతోపాటు కొన్ని రకాల మందులను తగలబెట్టారు. గ్రామంలోని ఓ వ్యక్తి వీటిని రెండు సిమెంట్ సంచుల్లో వేసుకుని, పాడుబడ్డ బావిలో పడేశాడని గ్రామస్తులు చెప్పారు. మందులను తగలబెట్టిన చోట.. ఎక్స్‌పైరీ దాటని మందులు కూడా ఉన్నాయి. దీనిపై సబ్ సెంటర్ ఏఎన్‌ఎం జయకుమారిని ‘సాక్షి’ వివరణ కోరింది. ‘‘కాలం చెల్లిన మందుల్లో కొన్నింటిని తగులబెట్టాం. మరికొన్నింటిని బావిలో పడేశాం. ఎక్స్‌పైరీ కాని మందులను ఎవరో కావాలనే పడేశారు. వాటికి నిప్పు అంటుకోకపోవడాన్ని గమనించవచ్చు’’ అని చెప్పారు. దీనిపై డీఎంహెచ్‌ఓ డాక్టర్ కొండల్‌రావును ‘సాక్షి’ వివరణ కోరింది. ‘‘ఎక్స్‌పైరీ తేదీ 2018, 2019 వరకు ఉన్న మందులు కూడా అక్కడ ఉండటంపై డిప్యూటీ డీఎంహెచ్‌ఓతో విచారణ జరిపిస్తాం’’ అని చెప్పారు.

సంక్షిప్తం

సారా విక్రేతల బైండోవర్


సారా విక్రేతలను బైండోవర్ చేస్తున్న దృశ్యం

ఇల్లెందురూరల్: మండలంలోని ఇద్దరు సారా విక్రేతలను ఇల్లెందు తహసీల్దార్ వద్ద ఎక్సైస్ అధికారులు బైండోవర్ చేశారు. నెహ్రూనగర్ గ్రామంలోని బానోత్ దేవా, బానోత్ జ్యోతి సారా విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వీరిపై గతంలో సారా కేసులు నమోదయ్యాయి. మరోమారు పట్టుబడడంతో తహసీల్దార్ వై.శ్రీనువాసు వద్ద బైండోవర్ చేశారు.

తాగుబోతుకు దేహశుద్ధి

ఇల్లెందు: మద్యం మత్తులో మహిళపై లైంగిక దాడికి యత్నించిన తాగుబోతుకు స్థానికులు దేహశుద్ధి చేశారు. పోలీసులకు అప్పగించారు. మండలంలోని హనుమంతులపాడు గ్రామంలోని గిరిజనేతరుడు లక్ష్మీనారాయణ, సోమవారం రాత్రి పీకలదాకా మద్యం తాగాడు. ఆ తరువాత వీధుల్లో వీరంగం వేయసాగాడు. ఓ వీధిలోని గిరిజన మహిళ ఇంటిలోకి చొరబడ్డాడు. ఆమె లైంగిక దాడికి యత్నించాడు. ఆమె తీవ్రంగా ప్రతిఘటించి గట్టిగా కేకలు వేయటంతో చుట్టుపక్కల వారంతా వచ్చారు. ఆ తాగుబోతుకు తాగిన మత్తంతా దిగొచ్చేలా దేహశుద్ధి చేశారు. ఆ తరువాత పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

వ్యక్తిపై షీ టీం కేసు

ఖమ్మంక్రైం: నగరంలోని సరిత క్లినిక్ సెంటర్‌లో నివాసం ఉంటున్న వివాహితను దేవరకొండ నాగరాజు అనే వ్యక్తి వెంటపడి ప్రేమించమని వేధిస్తూ.. తన సెల్‌ఫోన్ ద్వారా అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతున్నాడు. దీంతో ఆ మహిళ షీటీంను ఆశ్రయించింది. అతడి వివరాలను తెలుసుకున్న షీటీం సరిత క్లినిక్ సెంటర్‌లో నిఘా పెట్టి అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం షీటీం ఇన్‌చార్జి ఎన్.అంజలి అతడికి కౌన్సిలింగ్ ఇచ్చి.. టూటౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు.

మహిళ ఆత్మహత్య

పెనుబల్లి: ఓ మహిళ, పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మండలంలోని సూరయ్య బంజర్ తండాలో మంగళవారం రాత్రి ఇది జరిగింది. ఈ గ్రామస్తురాలు వాంకుడోతు చిలకమ్మ(55), కుటుంబ కలహాల నేపథ్యంలో మంగళవారం ఉదయం పురుగు మందు తాగింది. కుటుంబీకులు వెంటనే లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పెనుబల్లి కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించాలని అక్కడి వైద్యులు సూచించారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమె మృతిచెందింది. ఆమె బంధువులు మంగళవారం రాత్రి వియంబంజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కారు, ఆటో ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు



ప్రమాద దృశ్యాలు

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడు వద్ద మంగళవారం సాయంత్రం కారు, ఆటో ఢీకొన్నాయి. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. ఇల్లెందు నుంచి ఖమ్మం వైపు వెళుతున్న కారు, ఎదురుగా వస్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఒక డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి.

కేసు నమోదు

ఖమ్మంక్రైం: నగరంలోని త్రీటౌన్‌లో జరిగిన ఘర్షణపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా వారు మద్యం సేవించి రెండు గ్రూపులుగా ఏర్పడి జూబ్లీక్లబ్ ఎదుట ఘర్షణకు దిగారు. పోలీసులు రావడంతో పారిపోయారు. ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పోలీసులు వారిని టేకులపల్లి, రోటరీనగర్ వారుగా గుర్తించారు. మొత్తం ఆరుగురిపై కేసు నమోదు చేసి ఎస్‌ఐ నర్సింహారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

3313.00/1145.42°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – 05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



భద్రాద్రి సమాచారం

తెల్లవారుజామున 4.30 గంటలకు దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో మంగళవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	1,160	1,160
పెసలు	4,200	2,850
కందులు	4,080	3,100
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	2,800	2,800
ఎండుమిర్చి	9,000	7,500
తాలు మిర్చి	4,000	4,000
పత్తి	5,100	4,300

–ఖమ్మం,వ్యవసాయం

చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	167	196

పాడి-పంట

సేంద్రియ ఎరువుల తయారీ

వేంసూరు మండల వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసరావు సూచనలు



వ్యవసాయ భూమిలో మంద కడుతున్న గొర్రెలు

వేంసూరు:

మొక్కలు, జంతువుల అవశేషాల నుంచి తయారయ్యే సేంద్రియ ఎరువుల వినియోగంతో పంటలకు ఎంతో మేలు జరుగుతుంది. రసాయనిక ఎరువుల కన్నా.. సేంద్రియ ఎరువుల వల్ల దిగుబడి బాగుంటుంది. చాలా వరకు పంటలకు పురుగులు, తెగుళ్ల తగ్గడం వల్ల పురుగు మందుల ఖర్చు తగ్గుతుందనేది పలు పరిశోధనల్లోనూ, కొందరు రైతన్నలు తమ స్వీయ పర్యవేక్షణలోనూ తెలుసుకున్నారు. అందువల్లే చాలామంది రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు పురుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో వేంసూరు మండల వ్యవసాయ శాఖాధికారి వై. శ్రీనివాస రావు సేంద్రియ ఎరువుల వినియోగం, వాటి వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను ఇలా వివరించారు.

పశువుల ఎరువు..

రైతులు అనాధిగా వినియోగిస్తున్న ఎరువే ఇది. అయితే క్రమంగా వ్యవసాయంలో యాంత్రీకరణ చొరబడడంతో పశు సంతతి తగ్గి, పశువుల ఎరువు అందుబాటులో లేకుండా పోయింది. పంటలకు ఉపయోగించే ఎరువుల్లో ఇది చాలా ముఖ్యమైంది. ప్రాథమికంగా ఈ ఎరువు ఏపంట సాగులోనైనా వేసి తీరాల్సిందే. పంటకు పోషకాలను అందించడంతో పాటు పొలంలో కురిసిన వాన నీటిని ఒడిసి పట్టి పంటలకు అందించడంలో పశువుల పేడ కీలక పాత్ర పోషిస్తుంది.

కంపోస్టు ఎరువు..

గ్రామాల్లో లభ్యమయ్యే చెత్త, రాలిన ఆకులు, పార్థీనియం, కలుపు మొక్కలు కుళ్లిన కూర గాయలు, వేరు శనగ కాయల పొట్టు, వరి పొట్టు కలిపి పశువుల పేడ, మూత్రంతో కుప్పగా వేసి కుళ్లింప చేస్తే తయారయ్యే ఎరువే కంపోస్టు ఎరువు. ఇలా చేయడం వల్ల సేంద్రియ ఎరువు బాగా కుళ్లి పోతుంది. దీంతో నాణ్యమైన ఎరువునిస్తుంది.

కోళ్ల ఎరువు..

కోళ్ల ఫారాల్లో కింద వేసిన పొట్టు, కోళ్ల వ్యర్థాలతో కుళ్లిన మంచి సేంద్రియ ఎరువు తయారై ఉంటుంది. దాదాపు 40కోళ్ల నుంచి ఏడాదికి టన్ను ఎరువు వస్తుంది. ఈ కోళ్ల ఎరువులో 3శాతం నత్రజని, 2శాతం భాస్వరం, 2శాతం పొటాష్, పోషకాలు ఉంటాయి. తేమ తగ్గేకొద్దీ పోషకశాతం పెరుగుతుంది.

గొర్రెలు, మేకల ఎరువు..

గొర్రెల, మేకల ఎరువును పశువుల ఎరువు మాదిరిగానే భద్రపరిచి వినియోగించవచ్చు సాధారణంగా జీవాలతో ఎండాకాలంలో పంట భూముల్లో కట్టించాలి.

ఈ విధంగా పెంట కట్టించడం వల్ల అవి విసర్జించే మూత్రం, పెంటికలు నేరుగా పొలంలోకి ఇంకి భూమిని గుళ్లబారేట్లు చేస్తాయి. దుక్కి దున్నగానే ఎరువు అంతా భూమిలో పోయి పంటసాగు చేయగానే పోషకాలు వృథా కాకుండా పంటకు అందిస్తుంది. సేంద్రియ ఎరువులతో మురుగు సౌకర్యం మెరుగుపడుతుంది. ఇసుక నేలల్లో మట్టి రేణువుల అమరికను క్రమబద్ధీకరిస్తుంది. నీటిని గ్రహించి తేమ ఎక్కువ కాలం పట్టి ఉంచుకుని, పంటను బెట్టకు గురి కాకుండా చేస్తుంది.

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.



మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

కొత్తగూడెం	9848679191
కొత్తగూడెం రూరల్	7032022883
కొత్తగూడెం అర్బన్	9949702944
కొత్తగూడెం టౌన్	8008091951
సింగరేణి	9866929851
పాల్వంచ	9885250231
పాల్వంచ రూరల్	9908224897
జూలూరుపాడు	9704856686
చుంచుపల్లి	9010302330
సూపర్‌బజార్	9347111131
సుజాతనగర్	9440146603
కొత్తగూడెం లీగల్	9948246376

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

కాలుష్య కోరల్లో పాల్వంచ

- కేటీపీఎస్ 7వ దశతో మరింత పెరగనున్న కాలుష్యం
- జనావాసాల మధ్య నిర్మాణంతో ఇబ్బందులు

పాల్వంచ: పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న పాల్వంచ కాలుష్య కోరల్లో చిక్కుకుంటుంది. ఇప్పటికే కేటీపీఎస్‌లో 1,720 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, నవభారత్ కర్మాగారాల ద్వారా నిత్యం కాలుష్యం వెదజల్లుతుంది. కొత్తగా నిర్మిస్తున్న కేటీపీఎస్ 7వ దశ నిర్మాణం జనావాసాల మధ్యే నిర్మిసుండటం ప్రజలు మరింత కలవరం చెందుతున్నారు. 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 7వ దశను పట్టణానికి ఆనుకొని ఉన్న బొల్లేరుగూడెం, అల్లూరిసెంటర్, ప్రశాంత్‌నగర్ కాలనీ, సీతారాంపట్నం ఏరియాలకు దగ్గరగా నిర్మిస్తుండటంతో ఇబ్బందులు తప్పవని స్థానికులు వాపోతున్నారు.

అల్లూరి సెంటర్ సమీపంలో కూలింగ్ టవర్ నిర్మాణం చేపట్టడంతో ప్లాంట్ మొత్తం పట్టణ నడిబొడ్డున నిర్మిస్తున్నట్లు కనిపిస్తుంది. వీటి వల్ల రానున్న రోజుల్లో వైబ్రేషన్‌తో పాటు, వేడి, వాయి, శబ్ద కాలుష్యం జనవాసాలకు తాకే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. ఇళ్ల ముందు, చెట్లపై చూస్తే మందంగా బూడిద పడి కనిపిస్తుందని స్థానికులు వాపోతున్నారు.

ఆందోళనకు సిద్ధమవుతున్న స్థానికులు

కేటీపీఎస్ 7వ దశ నిర్మాణంతో దగ్గరలోని గ్రామాల ఇళ్ల ధరలు పడిపోయాయి. ఇళ్ల నిర్మాణాలు, ఇళ్లపాట్ల కొనుగోళ్లు, అమ్మకాలు ఒక్క సారిగా నిలిచి పోయాయి.

ఈ ప్రాంతాల వారికి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, సీఎస్‌ఆర్ పాలసీ కింద అభివృద్ధి పనులు చేపట్టాలని, అన్ లిమిటెడ్ మెడికల్ పాలసీని వర్తింపజేయాలని కోరుతున్నారు. దీనిపై కలెక్టర్‌కు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కమిషనర్‌ను, జెన్‌కో సీఎండీకి, కేటీపీఎస్ సీఈలను కలిసి వినతి పత్రాలను సమర్పించారు. త్వరలో అఖిలపక్షం నేతలు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల్ని కలిసేందుకు స్థానికులు సిద్ధమవుతున్నారు.


నివాసాల పక్కనే నిర్మిస్తున్న కేటీపీఎస్ 7వ దశ

జనావాసాల మధ్య నిర్మాణంతో ఇబ్బందులు తప్పవు



జనావాసాల మధ్య కేటీపీఎస్ 7వ దశ నిర్మాణం చేపట్టడం వల్ల స్థానికులకు ఇబ్బందులు తప్పవు. కనీసం 500 మీటర్ల దూరం కూడా లేని పరిస్థితి ఉంది. ప్రత్యక్ష ఆందోళనలకు కార్యాచరణ రూపొందిస్తున్నాం. – కిషోర్, బొల్లేరుగూడెం

ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి



ప్లాంట్ పక్కనే ఉన్న బొల్లేరుగూడెం, అల్లూరి సెంటర్ ఏరియా, ప్రశాంత్ నగర్ కాలనీ వాసులకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి. సీఎస్‌ఆర్ పాలసీ కింద అభివృద్ధి పనులు చేపట్టాలి. ఉచిత మెడికల్ సౌకర్యం కల్పించాలి. – చెన్నంశెట్టి రంగరావు

న్యూస్‌బాక్స్

విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత నూతన సంఘం


విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత జిల్లా కమిటీ

పాల్వంచరూరల్: లక్ష్మీదేవిపల్లిలోని శ్రీపోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మంగళవారం తెలంగాణ విశ్వబ్రాహ్మణ అర్చక, పురోహిత జిల్లా నూతన సంఘం ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులు సంగోజు సత్యనారాయణ, మునగడ రామబ్రహ్మాచారి, జిల్లా అధ్యక్షుడు అరెందుల యశ్వంత్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఉద్మోజు రామాచారి, అక్కినేపల్లి వసంత చారి, కార్యదర్శి వజ్రాల వెంకటకృష్ణాచారి, సహాయ కార్యదర్శి బాజోజు శ్రీనివాసాచారి, కోశాధికారి చింతోజు బ్రహ్మాచారి, కార్యవర్గ సభ్యులు అక్కినేపల్లి సంపత్, దాసోజు సతీష్, కొండగూరు విక్రమాచారిలను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు యశ్వంత్‌శర్మ తెలిపారు.

శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

పాల్వంచ: ఈనెల 6,7 తేదీల్లో నాగార్జున సాగర్‌లో నిర్వహించే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి గొడ్ల మోహన్‌రావు మాదిగ పిలుపు నిచ్చారు. మంగళవారం పాల్వంచలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు బొల్లేపోగు రవి, డప్పు, చెప్పు వృత్తిదారుల సొసైటీ నాయకులు కోట వెంకటేశ్వర్లు, వెంకటరత్నం, అందుగుల వెంకటమ్మ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

షఫీఉల్లాకు అదనపు బాధ్యతలు

పాల్వంచ: కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ షఫీఉల్లా మంగళవారం పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి కమిషనర్‌గా పనిచేసిన డీఈ భాస్కర్‌గౌడ్ ఉద్యోగ విరమణ చేయడంతో షఫిఉల్లాకు పాల్వంచ అదనపు బాధ్యతలను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అప్పగించారు. షఫీఉల్లా విలేకరులతో మాట్లాడుతూ అందరి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

సీఐను కలిసిన బీజేపీ నాయకులు

కొత్తగూడెంఅర్బన్: వన్ టౌన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన కన్నం కుమారస్వామిని మంగళవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు యర్రా కామేష్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో పట్టణ కార్యదర్శి కందుల విష్ణువర్ధన్, యువమోర్చా నాయకులు సాయి, హరికృష్ణ, మణిసాయి, అజయ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

టీవీపీఎస్ అధ్యక్షుడు గండపనేనికి సన్మానం

సూపర్‌బజార్(కొత్తగూడెం): వికలాంగుల సమస్యల పోరాటంలో తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టీవీపీఎస్) అధ్యక్షులు గుండపనేని సతీష్‌ను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు. మేదరబస్తీలోని ఆ సంఘం కార్యాలయంలో మంగళవారం నాయకులు ఇటీవల అంబేడ్కర్ నేషనల్ అవార్డు సాధించిన గుండపనేనిని సన్మానించారు. జిల్లా ప్రధాన ఎం.కిషోర్, లగడపాటి రమేష్, శ్రీనివాస్, ప్రసాద్‌గౌడ్, రమేష్, గజేంద్రుల వెంకట్ పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి


కేక్ కట్‌చేస్తున్న ఆర్‌టీఏ కృష్ణారెడ్డి

సూపర్‌బజార్(కొత్తగూడెం): లైసెన్సులు, రెన్యూవల్స్, రిజిస్ట్రేషన్ పనుల్లో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్‌టీఏ కృష్ణారెడ్డిని మంగళవారం యూనియన్ ప్రతినిధి బృందం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి, కేక్‌ను కట్‌చేయించారు. ప్రభుత్వాల నిబంధనలతో ఆటోరంగంలో పనిచేస్తున్న కార్మికులు లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు సకాలంలో జరుగక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోజుల తరబడి ఉపాధి కోలోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్వయంపాధిపై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికలకు వెసులుబాటు కల్పించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సూరిబాబు, గోవర్ధన్‌రెడ్డి, జోసఫ్, భాస్కర్ పాల్గొన్నారు.

రాజధానిలో రజక భవనం నిర్మించాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పాల్వంచ: రాజధానిలో రజకులకు రజక భవన్ నిర్మించాలని టీఎస్ జెన్‌కో రజక ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట సోములు అన్నారు. మంగళవారం విద్యుత్ కళాభారతి వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెరుకు అశోక్, ట్రెజరర్ ధర్మరాజుల శ్రీనివాస్, బీవీఆర్, సోమ నర్సయ్య, వెంకట రాములు, సత్తి రాజు, అయోధ్య, విజయ్, సోమయ్య, మల్సూర్, డి.రాము, నాగయ్య, ఆర్.సతీష్, స్టోర్ అధ్యక్షులు రెడ్డిరాజుల వెంకట్, సొసైటీ కార్యదర్శి ధర్మరాజుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: పాత పాల్వంచలోని ఎంఆర్‌సీ నందు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలండర్లను మండల విద్యాశాఖాధికారి వై.సరస్వతి మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల, పట్టణ కార్యదర్శులు బి.రాంబాబు, నగేష్, బి.సుధాకర్, బి.వీరు, సంతోష్, ఉషారాణి, సీతమ్మ, రహీముద్దీన్, రుప్సింగ్, మోహన్‌రావు, పాషా తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో జెన్‌కో డైరెక్టర్ పూజలు


జెన్‌కో డైరెక్టర్‌కు ఉద్యోగులు శుభాకాంక్షలు

పాల్వంచ: కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్ వద్ద గల కనకదుర్గ ఆలయంలో టీఎస్ జెన్‌కో డైరెక్టర్ సీ.రాధాకృష్ణ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేటీపీఎస్ ఓఅండ్ఎం కర్మాగారంలో మహిళా ఇంజనీర్ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబురాలు జరిపారు. జెన్‌కో డైరెక్టర్ రాధాదకృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఈ సమ్మయ్య, ఎస్ఈలు దేశ్యా, జయరాం, ధర్మరావు, హతిరాం పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం చేయాలి

సుజాతనగర్: ఈ నెల 28, 29, 30 తేదీలలో చేపట్టనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి పోటు వినోద్ సిబ్బందికి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన ఆశాడే కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శ్వాసకోశవ్యాధులు వాటి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. వైద్యాధికారి కె.రాజశేఖర్, హెచ్ఈఓ దుర్గాప్రసాద్, హెచ్‌వీ నాగమణి, హరిసింగ్, పద్మావతి, జానకి పాల్గొన్నారు.

రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి అర్చకులు మంగళవారం ప్రత్యేక పూజలు, నిత్య కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం జరిపించారు. గర్భ గుడిలో తెల్లవారుఝామున సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో పూజల అనంతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గర్భ గుడి నుంచి ఊరేగింపుగా ఆలయ ప్రాకార మండపంలోకి తీసుకొచ్చారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పెద్దమ్మ తల్లి ఆలయంలో చండీ హోమం

పాల్వంచరూరల్: పౌర్ణమి సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయంలోని యాగశాలలో మంగళవారం చండీ హోమ పూజలను అర్చకులు నిర్వహించారు. అమ్మవారి ఉత్సహ విగ్రహాన్ని మేళతాళాలతో యాగశాలకు తీసుకొచ్చారు. మండపారాధన, గణపతి పూజలు నిర్వహించారు. హోమం అనంతరం పూర్ణహుతి జరిపారు. హోమ పూజలో పాల్గొన్న భక్త దంపతులకు శేష వస్త్ర ప్రసాదాలను ఆలయ ఈఓ సంకటాల శ్రీనివాసరావు అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ కోడి బాలశౌరి, ధర్మకర్తలు కొత్త వెంకట్‌రెడ్డి, హన్మంతరావు, పోతురాజు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


చండీ హోమ పూజలు చేస్తున్న అర్చకులు

మహా చండీయాగం


యాగం దృశ్యం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం సమీపంలో గల శిల్పినగర్ కాలనీలోని శ్రీ దుర్గాగాయత్రి సర్వ దేవత శక్తి పీఠంలో మంగళవారం పుష్య పౌర్ణమి సందర్భంగా శ్రీ మహా చండీయాగం జరిగింది. శ్రీ లక్ష్మీగణపతి, గాయత్రి, నవ గ్రహ, సుబ్రహ్మణ్య స్వామి తదితర దేవతల హోమాలను అర్చకులు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు పండిత కేవీ సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో ఈ హోమాలు జరిగాయి.

రామయ్యకు ఘనంగా రాపత్తు సేవ


రాపత్తు సేవ నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి రాపత్తు ఉత్సవాన్ని అర్చకులు మంగళవారం స్థానిక తాత గుడి సెంటర్‌లోని శ్రీ గోవింద మండపంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల వారిని ప్రత్యేక పల్లకిలో ఉరేగింపుగా గోవింద మండపానికి తీసుకొచ్చారు. అక్కడ ఆశీనులను చేశారు. పుణ్యాహవచనం, మంగళాశాసనం తదితర పూజలు చేశారు. రామయ్యను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కరాటేలో పాల్వంచ విద్యార్థి ప్రతిభ

పాల్వంచ: హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఇటీవల కరాటే బుడో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో బ్రౌంజ్ మెడల్‌ను పాల్వంచలోని వీరభద్ర ఐటీఐ కళాశాల విద్యార్థి ధర్మరాజుల పవన్ సాధించాడు. మన దేశంతో పాటు ఆస్ట్రేలియా, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్, బైరిస్ దేశాల నుంచి 1200 వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పవన్‌ను మంగళవారం కళాశాల సెక్రటరీ, ప్రిన్సిపాల్ ముత్యాల ప్రవీణ్‌కుమార్, సిబ్బంది అభినందించారు.


పవన్‌ను అభినందిస్తున్న ప్రవీణ్‌కుమార్

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ Backlogs? Detain? Discontd? 6 నెలల్లోనే B.Tech, Ph.D, LLB, డిప్లొమా, M.Tech, డిగ్రీ, PG, D/B, ఫార్మశి, ఇంటర్, X పూర్తి చేయండి. ✆ 90141 22266. [B-699506]

■ డెరెక్ట్ః10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-676376]

DISTANCE EDUCATION

■ **Acharya Nagarjuna University** Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com. Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam. Cont: **9704405505.** [M-871606]

Real Estate

WANTED LANDS

■ స్థలములు కావలెను. Wanted Lands సంప్ర|| 7060155247, 8449459755 [G-607]

PLOT FOR SALE

■ కొత్తగూడెం, సుజాతనగర్‌లో వెంచర్ ప్లాట్స్ అమ్మకమునకు కలవు. గజం : 2700/- మరియు ఇండిపెండెంట్ ఇండ్లు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యము కలదు. 9640502060 [M-870743]

■ VJA-HYD హైవే చిల్లకల్లు జంక్షన్ నుండి 3 Km తిరుమలగిరి నందు ఇళ్ళ మధ్య BT రోడ్ ఫేస్ తిరుమల గార్డెన్ నందు గజం కేవలం 2300/- మాత్రమే. Ph: 9392785678, 9394085188 [G-676394]

INDEPENDENT HOUSE

■ ఖమ్మం, కోదాడ క్రాస్‌రోడ్డు దగ్గర 126, 106 గజాల్లో కొత్తగా నిర్మాణంలో ఉన్న ఇండ్లు 90% బ్యాంక్ లోన్‌తో అమ్మబడును. సెల్: 7731054616. [M-598556]

Services

GOLD FINANCE

■ మీ బంగారం బ్యాంకులలో గాని ఇతర ప్రైవేట్ సంస్థలలో గాని తాకట్టులో వుంటే విడిపించి, ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. 100% Genuine. సెల్: 96039 41444. [M-871617]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

BUSINESS OFFER

■ 100% క్యాష్‌బ్యాక్ బిజినెస్. రూ.600/-ల పెట్టుబడితో ప్రతిరోజు రూ.3,000/- లపైగా సంపాదన. మరియు నాన్ వర్కింగ్ ఆటోబైనరీ సిస్టమ్ కలదు. సెల్: 77807 21698. [M-870741]

Wanted

■ Relax Tea Cafe ఖమ్మం నందు కౌంటర్ చూసుకొనుటకు స్త్రీ (Lady) కావలెను. Qly. 10 Pass/Fail. సమయం : ఉదయం 9 గం||ల నుండి సా|| 6 గం||ల వరకు. సంప్ర. 9010639538 [M-871618]

■ KV Ramu బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్, సప్లయర్స్, క్లీనర్స్, డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 9948043318, 9885984236 [M-871615]

■ శ్రీ ఐశ్వర్య ఆటో ఫైనాన్స నందు పని చేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన లేడీ రిసెప్షనిస్ట్ లోకల్ (or) నాన్ లోకల్ వారు. Qly. 10th-డిగ్రీ, కరుణగిరి, ఖమ్మం. 9848482642 [M-598532]

■ మీ ఇంటి దగ్గరే ఉంటూ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా టైపింగ్‌చేస్తూ సంపాదించండి. వివరాలకు 9908810672. www.svonlinejobs.in. [M-598534]

■ ఖమ్మంలోని 2-4 వీలర్స్ షోరూమ్‌లలో పని చేయుటకు కలెక్షన్, మార్కెటింగ్, కం|| ఆపరేటర్స్, కో ఆర్డినేటర్స్, సర్వీస్ అడ్వైజర్స్, అకౌంటెంట్, రిసెప్షనిస్ట్ కావలెను. పాన్‌కార్డులు ఇప్పించబడును. 9866140489. [M-598536]

■ టెక్నికల్, నాన్‌టెక్నికల్ సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఆఫీస్ అసిస్టెంట్, క్లర్క్స్, రిసెప్షనిస్ట్, ITI, డిప్లమా, B.Tech, డిగ్రీ (ALL) స్త్రీ/పు. కావలెను. జీ: 12-18వేలు. 9948452019. [M-598519]

■ ఖమ్మంలోని ఆఫీస్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, కం|| ఆపరేటర్స్, అకౌంటెంట్స్, అడ్వైజర్స్, వర్క్ మేనేజర్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ఖమ్మం. 9494988316. [M-598537]

■ మీ జిల్లాల్లోని ప్ర|| ప్రై|| LTD కం||లకు సూ||వైజర్స్, ప్యాకర్స్, ITI ఆల్‌ట్రేడ్స్ ఇన్‌చార్జెస్, ఆపరేటర్స్ కావలెను. జీతం : 13,500/- ఆపైన + O.T కలదు. బో|| 2 వేలు. రూం+భో|| ఫ్రీ. Ph : 96760 28517. [V- 301]

■ ఉద్యోగాలు Govt. Reg సంస్థలో మీ మండలాల వారిగా D.O. ఉద్యోగాలు చేయుటకు 10 to డిగ్రీ స్త్రీ/పు|| కావలెను. జీతం 9000/- వెంటనే ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ హన్మకొండ. WGL సెల్: 7893866238 [WA-561]

■ ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయుటకు కావలెను. నెలకు అధిక సంపాదన. 5 సం|| అగ్రిమెంటు. R.J. ఎంటర్ ప్రైజస్ -95818 49878 [R-1301]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7330007407. [H-695925]

■ కంప్యూటర్ టైపింగ్‌వర్క్M.S.Wordలో టైప్ చేయాలి.నెలకు అత్యధిక సంపాదన మీ వద్ద కంప్యూటర్ ఉంటేచాలు. mncbpocompany @gmail.com. ఫోన్: 9133819652. [H-695195]

■ ఇంటి వద్దనే ఉండి ప్రముఖ ఇన్స్యూరెన్స్ కంపెనీ యొక్క పాతరికార్డ్స్ చూచి క్రొత్త రికార్డ్స్ రాయుటకు స్త్రీ/పు కావలెను. అందరూ అర్హులే వారానికి జీతం : 5 వేలు సంప్ర : 8463978841. [P- 897269]

■ SSC / ఇంటర్ (పాస్/ఫెయిల్) అయిన 26 మంది స్త్రీ/పు.లకు మా కంపెనీలో ఉద్యోగాలు. జీతం: 9,500+ కమీషన్ 4,500 + బోనస్ + ఫ్రీరూమ్. 32 సం||లోపు వారు వెంటనే సంప్ర: సింధు ప్రమోషన్స్, MRO ఆఫీస్‌రోడ్, కెనరాబ్యాంక్ ప్రక్క సందులో, ఖమ్మం. 7799871143. [M-598527]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆడిట్‌కు సిద్ధంగా ఉండాలి

జిల్లా వైద్యాధికారి కె.దయానందస్వామి


మాట్లాడుతున్న దయానందస్వామి

పాల్వంచ: అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బుధవారం నుంచి ఆడిట్ జరగనున్న నేపథ్యంలో రికార్డులు, రిజిస్టర్లను సిబ్బంది సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.దయానందస్వామి అన్నారు. మంగళవారం స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, పట్టణ ఆరోగ్య కేంద్రాల సీనియర్, జూనియర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ ఆరోగ్య మిషన్‌కు సంబంధించిన నిధులు, జమ, ఖర్చు, నిల్వ వివరాల రిజిస్టర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి పైసా ఖర్చును పీఎఫ్ఎంస్ ఆన్‌లైన్ సిస్టం ద్వారా ఖర్చు చేయాలన్నారు. అదేవిధంగా కేంద్రాల్లో ఖాళీల వివరాలు తెలపాలన్నారు. సమావేశంలో ఏఓ రాంకుమార్, సూపరింటెండెంట్లు కృష్ణారావు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ జిల్లా మినిస్ట్రీరియల్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సీహెచ్.నాగేశ్వరరావు, సెక్రటరీ రామారావు, ఏఓ రాంకుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సువర్ణ, ఇతర విభాగాల అధికారులు భాస్కర్ నాయక్, శిరీష, ఖురేషి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఎమ్మెల్యేలంతా కలిసిరావాలి


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఆదివాసీ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు

కొత్తగూడెంఅర్బన్: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని జరుగుతున్న ఉద్యమంలో ఆదివాసీ ఎమ్మెల్యేలు కలిసి రావాలని ఆదివాసీ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ దాట్ల నాగేశ్వర రావు కోరారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడీలను రాజ్యాంగ బద్ధంగా ఎస్టీలుగా గుర్తించలేదన్నారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. చట్ట విరుద్ధంగా లంబాడీలు 40 సంవత్సరాలుగా ఆదివాసీల విద్య, ఉద్యోగ, రాజకీయ సంక్షేమ పథకాలను దోపిడీ చేశారని ఆరోపించారు. జనవరి 8న రాష్ట్ర వ్యాప్తంగా మండల సమావేశాలు, 11న ఐటీడీఏల ఎదుట ధర్నాలు, జనవరి 17న మేడారంలో ఆదివాసీ తెగల సమ్మేళనం, 22న కలెక్టరేట్ల ముందు ధర్నాలు, ఫిబ్రవరిలో ఆదివాసీ ఎమ్మెల్యేల రౌండ్ టేబుల్ సమావేశం, ఫిబ్రవరి 22న చలో ఢిల్లీని నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో పూనెం రామచంద్రరావు, కాయం అరుణ, వాగబోయిన చంద్రమదొర, సోయం సత్యనారాయణ, సనప కోటేశ్వరరావు, కన్నెబోయిన వెంకటనర్సయ్య, రజినిబాబు, కనకరాజు, కిరణ్, కేశవచ యాకయ్య, శ్రీనివాసరావు, యాకయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ హయాంలోనే అభివృద్ధి


మాట్లాడుతున్న కొల్లు వెంకటరెడ్డి

కరకగూడెం: దివంగత నేత వైఎస్సార్ హయాంలోనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాయని, తర్వాత వచ్చిన ప్రభుత్వాలు విస్మరించాయని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లు వెంకటరెడ్డి తెలిపారు. కరకగూడెంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు గిరిజన గ్రామాల్లో రహదారులు, కనీస సౌకర్యాలు లేక గిరిజనులు, ఆదివాసీలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. వైఎస్సార్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద పీటవేశారని తెలిపారు. వైఎస్సార్ సంక్షేమ పథకాలైన ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ పథకాలను టీఆర్‌ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. 2014ఎన్నికలకు ముందు టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ మోసపూరిత హామీలు ఇచ్చి నేడు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ అశ్వాపురం, మణుగూరు మండలాల అధ్యక్షుడు వైవీ.పురుషోత్తం, కొల్లు ఉప్పల్‌రెడ్డి, కరకగూడెం మండల నాయకులు ఆర్.సత్యనారాయణ, గొంది పిచ్చయ్య పాల్గొన్నారు.

జ్యుడీషియల్ విచారణ చేపట్టాలి


కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

సాక్షి, కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా అహ్మద్‌పై వస్తున్న ఆరోపణలపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని యువజన కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గ కార్యదర్శి దుంపల ఓంప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఓంప్రకాష్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారిపట్ల అమర్యాదగా వ్యవహరించడంతోపాటు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే ఒంటరి మహిళలను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విచారించి ఆయనను భర్తరఫ్ చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాళోతు కోటేష్ నాయక్, వీరబాబు, నాయకులు మధు, మాన్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ రమేష్


హాజరైన ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు

మెరుగైన వైద్యసేవలు అందించాలి

వైద్య ఆరోగ్యశాఖ జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్ కె.రమేష్

జూలూరుపాడు: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్ కె.రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడంతోపాటు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు మరణాల రేటు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవం చేయించుకునేలా చూడాలన్నారు. ఆశ కార్యకర్తలు దినచర్య రికార్డుల్లో వివరాలు నమోదు చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎస్.గీత, డాక్టర్ శ్రీధర్, సీహెచ్‌ఓ పాపయ్య, హెల్త్‌సూపర్‌వైజర్లు అనంతరాములు, పద్మ, సుభద్రమ్మ, హెల్త్‌అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎంలు రాజమ్మ, సుజాత, వెంకటముత్యం, ఝాన్సీరాణి, ఆదిలక్ష్మి మంగమ్మ, రీనా, రాణి, జీజ, నాగమణి, సావిత్రి, పార్వతి, అనూష, పరమేశ్వరి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను జయప్రదం చేయండి

జూలూరుపాడు: జనవరి 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్ కె.రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులు 1,12,165 ఉన్నారన్నారు. వారికి తప్పకుండా పోలియో చుక్కలు వేయాలన్నారు. జనవరి 28, మార్చి 11న రెండు విడతల్లో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇందుకు గాను జిల్లాలో 1125 బూత్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 112 రూట్స్, మోబైల్ టీమ్స్ 76, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్‌ల్లో 52 బూత్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 100 శాతం పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎస్.గీత, డాక్టర్ శ్రీధర్, సీహెచ్‌ఓ పాపయ్య, హెల్త్‌సూపర్‌వైజర్లు అనంతరాములు, పద్మ, సుభద్రమ్మ ఉన్నారు.

వ్యవసాయాధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లా వ్యవసాయాధికారుల సంఘం నూతన సంవత్సర డైరీని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో వ్యవసాయాధికారులంతా నిబద్ధతో పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏలు రవికుమార్, కరుణశ్రీ, ఏఓలు రఘుదీపక్, అనూష, అశోక్, రాకేష్ తదితులు పాల్గొన్నారు.


డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్న స్మార్ట్ ఫోన్లు

తగ్గుతున్న మానసిక స్థైర్యం, చిన్నారుల్లో దృష్టిలోపం

వ్యసనంగా మారి పెడదోవ పడుతున్న యువత





వైరారూరల్:

స్మార్ట్‌ఫోన్ల వినియోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. స్మార్ట్‌ఫోన్ ఉంటే ప్రపంచం మొత్తం చేతుల్లో ఉన్నట్లే. నెట్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ షాపింగ్, గేమ్స్, ట్రైన్, బస్ టికెట్ల రిజర్వేషన్.. ఇలా ఎన్నో సౌకర్యాలను అరచేతిలో పెట్టింది. అయితే నష్టాలు కూడా అదేస్థాయిలో ఉన్నాయి. స్మార్ట్ ఫోన్ ఎక్కువగా వినియోగిస్తున్న విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారని, పరీక్షల సమయంలో రీడింగ్ పవర్ తగ్గుతోందని, మతిమరుపు వస్తోందని నిపుణులు చెబుతున్నారు. యువత పెడదోవ పట్టేందుకు స్మార్ట్ ఫోన్లలో లభ్యమవుతున్న కొత్త కొత్త యాప్స్ కూడా కారణమవుతున్నాయి.

బంధాలు మరింత దూరం..

ఆధునిక కాలంలో ఇప్పటికే బంధాలకు, బంధుత్వాలకు ప్రాధాన్యం తగ్గిపోయింది. అనురాగం, ఆప్యాయతలకు దూరమవుతూ ఏ కుటుంబానికి ఆ కుటుంబమే అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. స్మార్ట్ ఫోన్ రాకతో కుటుంబ సభ్యుల మధ్య కూడా ఎడబాటు పెరుగుతోంది. సెలవురోజుల్లో కుటుంబమంతా కబుర్లు చెప్పుకునే గంట, అరగంట వ్యవధిలో కూడా చేతిలో స్మార్ట్‌ఫోన్లు దర్శనమిస్తున్నాయి. రెండు, మూడు మాటలు మాట్లాడడం.. ఆ తర్వాత 'స్మార్ట్' ప్రపంచంలోకి వెళ్లిపోవడం జరుగుతోంది. స్నేహితులను కలిసినప్పుడుగానీ, ప్రయాణాల్లోకానీ ఫోన్ తప్ప మరో ధ్యాస లేకుండా పోతోంది. కనీసం ముచ్చట్లు చెప్పుకునే పరిస్థితి కూడా లేదు. నలుగురు సభ్యులు ఉన్న ఇంట్లో కనీసం మూడు స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయి. వినియోగం.. వ్యసనంగా మారుతోంది.

ప్రమాదమే..

కాలంతో పాటు ప్రయాణం చేయాలనే భావనతో అందరూ స్మార్ట్‌ఫోన్ల వైపు అడుగులు వేస్తున్నారు. కానీ దాని వల్ల కలిగే నష్టాలు, సమస్యలు గ్రహించలేకపోతున్నారు. ఇంట్లో పిల్లలు అన్నం తినకుండా మారాం చేసే సమయంలో స్మార్ట్ ఫోన్లు చేతికి ఇచ్చి వారిని అదుపు చేస్తున్నారంటే ఆ ఫోన్లు ఎంత ప్రభావితం చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. పిల్లలు నిత్యం ఫోన్లలో గేమ్స్ ఆడుతుంటారు. ఐదు, పది నిమిషాలయితే ఫర్వాలేదు. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన చిన్నారులు అదే పనిగా 'స్మార్ట్' లోకంలో మునిగిపోతున్నారు. స్నాక్స్ అడగడం మానేసి అమ్మ.. ఫోన్ అనే స్థాయికి వచ్చేస్తున్నారు.

అనర్థాలు జరుగుతున్నా..

ఈ ఫోన్ల వినయోగం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నా ఇంట్లో వారే పిల్లలకు ట్యాబ్‌లు కొనుగోలు చేసి అందులో గేమ్స్‌ను ఆప్‌లోడ్ చేసి ఇస్తున్నారు. పలు రకాల గేమ్స్ అందుబాటులో ఉండడం అవి ఆడుతుండడంతో పిల్లల్లో మానసిక స్థైర్యం కోల్పోతున్నారు. స్కూలు, ట్యూషన్లతో సమయం సరిపోయే చిన్నారులకు గంట, అరగంటో సమయం దొరికినా, ఆదివారమైనా వీధుల్లో కెళ్లి ఆడుకునేవారు. స్మార్ట్ ఫోన్ వచ్చాక ఆ పరిస్థితి కూడా లేకుండా పోయింది. మూడేళ్ల వయసు నుంచే పిల్లలు స్మార్ట్‌ఫోన్లకు అలవాటు పడుతుండడం గమనార్హం.

యువత పెడదోవ..

స్మార్ట్ ఫోన్లు వినియోగించుకునే వారిలో అత్యధికులు యువతీ యువకులే. ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చేసే విద్యార్థులకు స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా మారిపోయింది. ఆన్‌లైన్ షాపింగ్, కొనుగోళ్లతో యువత దీనిపై మరింత ఆధారపడుతోంది. ఇది లాభదాయకమే అయినా.. యువత లోకజ్ఞానాన్ని కోల్పోతోంది. ఉపయోగపడే యాప్స్‌తో పాటు అనర్థాలు కలిగించే యాప్స్ కూడా అందుబాటులో ఉంటున్నాయి. దీంతో పెడదోవ పట్టేందుకు కూడా కారణమవుతోంది. స్మార్ట్‌ఫోన్ల సోషల్ మీడియా మరింత విస్తృతంగా మారిపోయింది. రాత్రి, పగలు తేడాలేకుండా సోషల్ మీడియాలో 'స్మార్ట్' చాటింగులకే యువతీ యువకులు అధిక సమయం కేటాయిస్తున్నారు. ఫలితంగా ఒంటరితనానికి గురువుతున్నారు. ఇది నిర్ణయాత్మక శక్తిని నశింపజేసే అవకాశం ఉంది. స్మార్ట్ ఫోన్ ద్వారా వచ్చే కాంతి వల్ల దృష్టి లోపం కూడా కలుగుతోందని వైద్యులు తేల్చి చెబుతున్నారు.

మెదడుపై రేడియేషన్ ప్రభావం



ఎక్కువ శాతం యువత హెడ్‌ఫోన్స్‌ను వినియోగిస్తున్నారు. వీటి ప్రభావాన్ని మెదడుపై చూపిస్తుందని, మైగ్రేన్, తలనొప్పి వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. పలువురు హెడ్‌ఫోన్ పెట్టుకుని బైక్‌లపై ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా లేకపోలేదు.

మూడేళ్ల నుంచే..

ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో పట్టణ కేంద్రాల్లో స్మార్ట్‌ఫోన్ల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. పలు సంఘటనలపై కేసులు కూడా నమోదయ్యాయి. నిపుణుల సూచనల ప్రకారం మూడో ఏట నుంచే చిన్నపిల్లలు స్మార్ట్ ఫోన్లకు ఎక్కువగా అలవాటు పడుతున్నారు. పది నుంచి పద్నాలుగు లోపు వయస్సున్న విద్యార్థులు ఫోన్లకు సమయం ఎక్కువగా కేటాయిస్తున్నారు. ఇక పదోతరగతి దాటిన విద్యార్థులు ఏకంగా స్మార్ట్‌ఫోన్ తమకు సొంతంగా ఉండాలనే భావనకు రాగా తల్లిదండ్రులు సైతం దీనికి అంగీకరిస్తున్నారు. నిపుణుల అంచనా ప్రకారం ప్రతి వందమందిలో 70 మంది స్మార్ట్‌ఫోన్లే కలిగి ఉంటుండగా రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరగనుంది.

మంచి.. మాట.. లేదండోయ్...


కుటుంబ సభ్యులు మొత్తం ఏదైనా పండ
పలు విషయాలపై చర్చించుకొనే వారు.
గురు కలిసినా.. ప్రయాణం చేస్తున్నా ఒ
మాటలకు మంచి పరిమితమతున్నారు.
తీయడం అసంకల్పిత ప్రతీకారచర్యగా
చివరకు ఉదయం వ్యాయామానికి వచ్చే
ఫోన్ లేకుండా రావడంలేదు.

శృతిమించితే.. భవిష్యత్ ఆందోళనకరం..

సూపర్‌బజార్(కొత్తగూడెం): స్మార్ట్ ఫోన్ ఎక్కువగా వినియోగిస్తే పిల్లల భవిష్యత్ ఆందోళనకరంగా మారుతుంది. మెదడుపై తీవ్ర ప్రభావం చూపితే రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. రక్తప్రసరణలో మార్పులు వస్తా యి. మెదడు ఎదగకుండా సింక్ అయ్యే ప్రమా దం కూడా పొంచి ఉంది. తదేకంగా స్మార్ట్ ఫోన్లను చూడటం వల్ల కంటిలోని రెటీనా దెబ్బతింటుంది. క్రమక్రమంగా కంటి చూపుపై కూడా ప్రభావం చూపుతుంది. మహిళల్లో గర్భసంచిపై ప్రభావం పడుతుంది. చిన్నపిల్లలు పొట్టమీద పెట్టుకుని స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తుండటం వల్ల రేడియేషన్ ప్రభావంతో భవిష్యత్తులో అండాల విడుదల ఆగిపోయి సంతానోత్పత్తిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అతిగా వినియోగిస్తే బ్రెయిన్ ట్యూమర్, కేన్సర్, ఫిట్స్ తదితర రోగాల బారిన పడే అవకాశం కూడా లేకపోలేదు. చెవిలోని కర్ణభేరి కూడా దెబ్బతిని చెవుడు రావొచ్చు. ఇయర్‌ఫోను వా డటం వల్ల కొంతమాత్రమే ఉప
సంతానోత్పత్తిపై రేడియేషన్ ప్రభావం కారణంగా మనిషి ఎదుగుదల కుంచించుకుపోతుంది. మేధా
ఫోన్ల వాడకం వల్ల తగ్గుతుంది. చిన్నపిల్లలకు అన్నం తినేటప్పుడు లేదా ఇతర తినుబండారాలు పెట్టేటప్
న్‌చేసి చందమామ పాటలు, కార్టూన్ వీడియోలు చూపించడాన్ని తల్లిదండ్రులు మానుకోవాలి.

–డాక్టర్ శంకర్ నాయక్, ఎంఎస్





గలకు కలుసుకుంటే
కానీ ఇప్పుడు నలు
కట్రెండు నిమిషాల
వెనువెంటనే ఫోన్
మారిపోయింది.
వారు సైతం చేతిలో



శమనం ఉం టుంది.
సంపత్తి కూడా స్మార్ట్
ప్పుడు సెల్‌ఫోన్లు ఓపె

సర్జన్, కొత్తగూడెం

మతిమరుపు వస్తుంది..



పిల్లలు నిత్యం స్మార్ట్‌ఫోన్లలో గేమ్స్ ఆడుతుంటారు. దీని ద్వారా మెదడుకు క్యాలికేషన్ శక్తి తగ్గిపోతుంది. చదువు సామర్థ్యం తగ్గడంతో పాటుగా మతిమరుపు వస్తుంది. ఫోన్లలో ఉండే కాంతి కళ్లల్లో పడుతుండడంతో దృష్టిలోపం వస్తుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పిల్లలను స్మార్ట్‌ఫోన్లకు దూరం ఉంచాలి.

–డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా

ఎక్కువగా స్మార్ట్‌ఫోన్లే అడుగుతున్నారు



గతంలో కీబోర్డు ఫోన్లు ఎక్కువగా అమ్ముడయ్యేవి. టచ్ ఫోన్లు అడిగే వారు అరుదుగా ఉండేవారు. కానీ ఇప్పుడు అందరూ స్మార్ట్ ఫోన్లతో పాటుగా కొత్త ఫీచర్ ఫోన్లను అడుగుతున్నారు. ఎవరూ షాపుకు వచ్చిన సుమారు రూ. 7 వేల పైధర ఫోన్లను అడుగుతున్నారు. లేదంటే ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తున్నారు.

–అనుమోలు రాకేష్, సెల్‌ఫోన్ షాపు యాజమాని

ఫోన్లు ఇస్తేనే అదుపులో ఉంటున్నారు



పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన వెంటనే ఫోన్ కోసం వెతుకుతున్నారు. ఫోన్లలో గేమ్స్‌ను డౌన్‌లోడ్‌లు చేసి మరి ఆడుతున్నారు. వద్దంటే మారాం చేస్తున్నారు. అన్నం కూడా తినడం లేదు. తప్పని పరిస్థితుల్లో ఇవ్వాల్సివస్తోంది.

–మామిడాల కవిత, గృహిణి, వైరా

నష్టమే ఎక్కువ



ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటోంది. చిన్నపిల్లలు, యువకులు అడిక్ట్ అయిపోతున్నారు. గంటల తరబడి అదేలోకంలో ఉంటున్నారు. ఇలాగే కొనసాగితే కలివిడితనం లేక ఒంటరితనానికి గురవుతారు. స్కిల్స్ కూడా పడిపోతాయి. కేవలం సమాచారం కోసం మాత్రమే ఈ ఫోన్లను వినియోగించుకోవాలి.

–బి.ప్రగతి, గృహిణి, పాల్వంచ

నియంత్రణ ఉండాలి



ఒకప్పుడు ఏదైనా వస్తువును కొనుగోలు చేయాలంటే దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఏది కావాలి అనుకున్న పలు రకాల యాప్స్ అందుబాటులో ఉంటున్నాయి. ఆన్‌లైన్ చేసుకుంటే అవి మన వద్దకే వస్తున్నాయి. అయితే స్మార్ట్ ఫోన్లతో నష్టాలు కూడా ఉన్నాయి. ఎంత మేరకు అవసరమో అంతే వాడుకోవాలి.

–కట్ల పూజిత బీటెక్ విద్యార్థిని, వైరా

ఎక్కువగా వినియోగించొద్దు..



ఒకప్పుడు పరీక్ష ఫలితాలు వస్తే నెట్ సెంటర్‌కు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఫోన్‌లోనే తెలుస్తున్నాయి. టికెట్ రిజర్వేషన్, బ్యాంకింగ్ కోసం ఫోన్లు వినియోగిస్తున్నాం. గూగుల్ మ్యాప్ ద్వారా అడ్రస్ కూడా తెలుసుకోవచ్చు. కానీ స్మార్ట్‌ఫోన్‌లో సినిమాలు చూసినా, ఎక్కువ సేపు చాటింగ్ చేసినా నష్టం తప్పదు.

– కె లక్ష్మీప్రసన్న, బీటెక్ విద్యార్థిని, సిరిపురం

చదువుపై ప్రభావం



ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు లేకుండా ఉండలేని పరిస్థితి. ఫోన్లలో ఉండే యాప్స్ స్నేహితులను దగ్గరికి చేస్తుంది. స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలోని ఏ సమాచారమైనా తెలుసుకోవచ్చు. కానీ గంటల తరబడి వినియోగించడం వల్ల విలువైన సమయం వృథా అవుతుంది. చదువుపై ప్రభావం పడుతుంది. ఆరోగ్యం దెబ్బతింటుంది.

–వి గోపాలకృష్ణ బీటెక్ విద్యార్థి, వల్లాపురం



మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న ఖమ్మం జట్టు

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ ప్రారంభం

లీగ్‌లో వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి శుభారంభం

ఖమ్మంస్పోర్ట్స్: రాష్ట్రస్థాయి సీనియర్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ పోటీలను ముఖ్య అతిథులు విచ్చేసిన ఖమ్మం రూరల్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్మాన్ ఐజాక్ ప్రారంభించారు. తొలుత స్వర్గీయ సీనియర్ కోచ్, మాజీ శాట్స్ డీడీ జుజ్జూరి సారయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏసీపీ పి.నరేష్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల నిర్వహణకు పోలీస్‌శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. బాస్కెట్‌బాల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నార్మన్ ఐజాక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడల కోటాను పెంచి మరింత ప్రోత్సహించాలన్నారు. అనంతరం క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించి పోటీలను ఆరంభించారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.రమణయాదవ్, వరంగల్ జిల్లా కార్యదర్శి ములంగి ప్రతాప్‌రెడ్డి, ఖమ్మం నగర సీఐలు రాజిరెడ్డి, నాగేంద్రచారి, కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు.

తొలిరోజు ఫలితాలు..

వరంగల్–నిజామాబాద్‌పై 71–46 పాయింట్ల తేడాతో.. రంగారెడ్డి–నల్లగొండపై 85–48 తేడాతో.. ఖమ్మం–మహబూబ్‌నగర్‌పై 46–43 తేడాతో విజయం సాధించాయి.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి



మాజీ బాస్కెట్‌బాల్ కోచ్ జుజ్జూరి సారయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నటిస్తూ.. ఆడుతున్నా..

ఖమ్మంస్పోర్ట్స్: జాతీయస్థాయి క్రీడాకారుడిగా ఉండగానే అనుకోకుండా సినీరంగంలో అవకాశాలు వచ్చాయని, దీంతో ఆ రంగంలో కూడా రాణిస్తున్నానని అరవింద్‌కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన సాక్షితో మాట్లాడారు. 'బాస్కెట్‌బాల్లో జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించాను. నాటి నుంచి బాస్కెట్‌బాల్ ఆడుతూ సీనియర్ విభాగంలో పాల్గొని ప్రతిభ చూపాను. ఇదే సమయంలో సినీ రంగంలో అవకాశాలు రావడంతో వదులుకోకుండా నటిస్తున్నాను. ఇప్పటివరకు ప్రేమమ్ సినిమాలో చేసిన క్యారెక్టర్ మంచి గుర్తింపు తెచ్చింది. అప్పటి నుంచి అవకాశాలు వస్తూనే ఉన్నాయి. ఏమాత్రం కొద్ది సమయం దొరికినా బాస్కెట్‌బాల్ ఆడేందుకు ప్రయత్నిస్తున్నాను' అని వివరించారు. బాస్కెట్‌బాల్లో ప్రతిభ చూపి, ఉత్తమ క్రీడాకారుడిగా ఎదిగేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో బాగా ఆడి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవుతానని ధీమా వ్యక్తం చేశారు.



సినీ నటుడు, బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు అరవింద్‌కృష్ణ

డిసెంబర్‌లో 91 శాతం ఉత్పత్తి

డిసెంబర్ మాసంలో ఏరియా వారీగా ఉత్పత్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి			
ఏరియా	టార్గెట్	ఉత్పత్తి	శాతం
కొత్తగూడెం	8,60,600	8,98.751	117
ఇల్లెందు	4,75,000	3,33.437	113
మణుగూరు	5,34,000	4,98,534	113
రామగుండం-1	5,55,700	4,37,902	100
రామగుండం-2	6,85,800	3.53.651	85
రామగుండం-3	6,10.000	6,13,440	95
భూపాలపల్లి	4,59,300	3,30,615	64
ఆడ్రియాల	2,76,500	51,861	18
బెల్లంపల్లి	6,50,000	5,62,835	90
మందమర్రి	4,84,000	1,63,577	66
శ్రీరాంపూర్	5,10,800	2,49,768	83
యూజీల టార్గెట్	11.31,300	6,93,171	61
ఓపెన్‌కాస్టుల టార్గెట్	51,18,,100	49,81,971	97
ఓసీ,యూజీలు			
కలిపి,మొత్తం	62,49,400	56,75,142	91

- సింగరేణి వ్యాప్తంగా భూగర్భ గనుల్లో 61, ఓపెన్ కాస్ట్‌ల్లో 97 శాతం బొగ్గు వెలికితీత
- 4 ఏరియాల్లోనే 100 శాతం, 7 ఏరియాలు వెనుకంజ



ఓపెన్ కాస్ట్‌లలో ఉత్పత్తి జరుగుతున్న దృశ్యం

> సింగరేణి వ్యాప్తంగా ఉన్న 30 భూగర్భ గనులు, 16 ఓపెన్ కాస్ట్‌ల్లో డిసెంబర్ మాసంలో 62,49,400 టన్నుల లక్ష్యానికి గాను 56,75,142 టన్నులు, అనగా 30 భూగర్భ గనుల్లో 6,93,171 టన్నులు, 16 ఓపెన్ కాస్ట్ గనుల్లో 49,81,971 టన్నులు అనగా 97 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించింది.

9 మాసాల్లో వివిధ ఏరియాలు సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలు			
ఏరియా	లక్ష్యం	ఉత్పత్తి	శాతం
కొత్తగూడెం	68,36,000	66,74,538	98
ఇల్లెందు	40,7,000	28,32,043	70
మణుగూరు	47,25,600	48,80,809	103
రామగుండం-1	45,66,100	43,44,776	95
రామగుండం-2	53,78,000	44,72,371	83
రామగుండం-3	45,70,000	54,91,281	120
భూపాలపల్లి	27.05,700	23,98,928	89
అండ్రియాల	24,65,500	4,77,822	19
బెల్లంపల్లి	50,10,000	53,32,307	104
మందమర్రి	33,75,200	18,14,564	54
శ్రీరాంపూర్	39,85,000	33,71,995	85
మొత్తం యూజీలలో	97.44,500	61,56,055	63
మొత్తం ఓసీలలో	3,79,42,600	3,58,35,379	94
గ్రాండ్ టోటల్	4,76,87,100	4,19,91,434	88

సింగరేణి(కొత్తగూడెం):

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ప్రతి నెలా మొదటివారంలో హైదరాబాద్‌లోని సింగరేణిభవన్‌లో జీఎంలతో సమీక్షా సమావేశం ఏర్పాలు చేసి ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని చెబుతున్నా ఫలితం ఉండడంలేదు. ప్రతి ఏరియా రోజువారీ లక్ష్యాసాధనకు కృషిచేయాలని, ముఖ్యంగా భూగర్భగనులలో 100 శాతం ఉత్పత్తి లక్ష్యాలను ఖచ్చితంగా సాధించాలని రివ్యూమీటింగ్‌లో 11 ఏరియాల జీఎంలకు ఆదేశాలు జారీచేసినా అధికారుల తీరుమారలేదు. రోజువారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో గతంలో భూగర్భగనులు మాత్రమే వెనకబడి ఉండేవని, కానీ ఇటీవల కాలంలో ఓపెన్‌కాస్ట్ గనులు కూడా ఉత్పత్తి 100 శాతం సాధించక వెనకబడి ఉన్నాయని ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, తొమ్మిది మాసాలలో 47,68 మిలియన్ టన్నుల లక్ష్యానికి 41.99 మిలియన్ టన్నుల ఉత్పత్తిని అనగా 88 ఉత్పత్తిని మాత్రమే సాధించిందని సింగరేణి గణాంకాల ద్వారా తెలిసింది. గత ఎడాది ఇదే మాసంలో 42,41, అదేవిధంగా 2015-16లో 43.24 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించిన సంస్థ ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో సుమారు 6 మిలియన్ టన్నుల వెనుకంజలో ఉన్నట్లు సింగరేణి గణాంకాలు చెబుతున్నాయి. సంస్థ చైర్మన్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు నెలవారీ లక్ష్యాల సాధనకు ఎన్ని ప్రణాళికలు వేసినా ఏరియాలలో ఉన్నతాధికారులు వాటిని అమలు చేయటంలో విఫలమవుతున్నారని, ఫలితంగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో కేవలం నాలుగు ఏరియాలు (కొత్తగూడెం ఏరియా 8,70,610 లక్షల టన్నుల లక్ష్యానికి 10.18,992 టన్నులు అనగా 117%, మణుగూరు ఏరియా 113%, ఇల్లెందు 113%, ఆర్జీ-1 ఏరియా 100% ఉత్పత్తిని సాధించగా, మిగిలిన 7 ఏరియాలైన ఆర్జీ-2-85%, ఆర్జీ-3 95%, భూపాలపల్లి 64%, ఆండ్రియాలప్రాజెక్ట్-18%, బెల్లంపెల్లి-90%, మందమర్రి-66%, శ్రీరాంపూర్ ఏరియా-83%, 7 ఏరియాల్లో ఉత్పత్తి వెనుకంజలో ఉన్నాయని కార్మికులు చర్చించుకుంటున్నారు.

రీజియన్‌లో ఉత్పత్తి మెరుగు..

గడచిన 9 మసాలలో కొత్తగూడెం రీజియన్‌లోని కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాలలో గత నెలకంటే బొగ్గు కొంత మెరుగ్గా ఉంది. డిసెంబర్ మాసంలో మూడు ఏరియాలలో కొత్తగూడెం ఏరియా 117%, మణుగూరు ఏరియా 113%, ఇల్లెందు ఏరియా 113% ఉత్పత్తి సాధించాయి. మిగిలిన రీజియన్‌లలో ఏ రీజియన్ 100% ఉత్పత్తిని సాధించకలేకపోయాయి. 11 ఏరియాలలో కలిపి డిసెంబర్ మాసానికి 47.68 మిలియన్ టన్నుల లక్ష్యానికి గాను 41.99 మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసింది. అంతేకాకుండా రానున్న జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో 90 పని దినాల్లో సుమారు 25.01 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాలి. ఈలెక్కన ఇప్పటికి రోజుకు 2 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలని భావిస్తున్న యాజమాన్యం రోజుకు 2.50 లక్షల టన్నుల ఉత్పత్తి చేస్తేనే లక్ష్యాసాధన సాధ్యమవుతుందని అధికారులు లెక్కలు వేసుకుంటున్నారు.

కొత్తగూడెం ఏరియా పెద్దన్న పాత్ర

విలేకరుల సమావేశంలో ఏరియా జీఎం



మాట్లాడుతున్న ఏరియా జీఎం రమణమూర్తి

సింగరేణి(కొత్తగూడెం): బొగ్గు ఉత్పత్తిలో కొత్తగూడెం ఏరియా పెద్దన్నపాత్ర పోషించిందని, సింగరేణి 128 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించటమే కాకుండా సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో అగ్రస్థానం సాధించిందని ఏరియా జీఎం కేవీ.రమణమూర్తి తెలిపారు. మంగళవారం ఏరియా జీఎం కార్యాలయ ఆవరణలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో 10 లక్షల 18 వేల 992 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయటమేకాకుండా, 10 లక్షల 2 వేల 576 టన్నులు అనగా 238 రేకుల బొగ్గును రవాణాచేసి అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు. గడచిన 9 మాసాలలో 68,36,000 టన్నుల లక్ష్యానికి 66,74,538 టన్నులు, 98 శాతం సాధించిందన్నారు. కొత్తగూడెం ఏరియా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఇంత మొత్తంలో ఉత్పత్తి చేయటం ఇదే మొదటిసారని, ఇందుకు సహకరించిన అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు, కార్మికులకు జీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో రానున్న మూడు మాసాలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించి ఏరియాకు మంచిపేరు తేవాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఏజీఎం కె వి.వి.సత్యానారాయణ, డీజీఎం సివిల్ తిరుకోటి సూర్యనారాయణ, డీజీఎం పర్సనల్ సాల్మన్, డీవైజీఎం కృష్ణగోపాల్ తివారీ, డీవైజీఎం(ఐఈ)జ్యోతి, డీజీఎం (ఈ అండ్ఎం) బీడీవీ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్‌రావులు పాల్గొన్నారు.

ఆర్‌సీహెచ్‌పీ ఉద్యోగులకు రూ.లక్ష నజరానా

సింగరేణి(కొత్తగూడెం): ఏరియా పరిధిలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్‌సీహెచ్‌పీ) కార్మికులకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ మంగళవారం రూ. లక్ష గిఫ్ట్‌గా అందజేసినట్లు ఏరియా డీవైజీఎం పర్సనల్ సాల్మన్ తెలిపారు. డిసెంబర్ నెలలో 238 రేకుల బొగ్గును రవాణా చేసినందుకు గాను ఈగిఫ్ట్‌ను అందజేసినట్లు తెలిపారు. సింగరేణి ఏర్పడిన నాటి నుంచి ఇంత బొగ్గును రవాణాచేయటం ఇదే ప్రప్రథమన్నా రు. ఇందుకు సహకరించిన అధికారులకు, సూపర్‌వైజర్లకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇన్సెంటివ్‌లు ప్రకటించినా ఊపందుకోని ఉత్పత్తి

వార్షిక లక్ష్యం 66.06 మిలియన్ టన్నులు



బొగ్గు వెలికితీస్తున్న దృశ్యం

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం గడువు మరో 90 రోజులే మిగిలింది. 2017-18 సంవత్సరంలో 66.06 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉండగా ఇప్పటివరకు 41.99 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనలో 88 శాతం చేరుకుంది. 2016-17 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ చివరినాటికి 42.41మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పసాధించి ముందంజలో ఈసారి మాత్రం కొంత వెనకబడింది. సింగరేణి వ్యాప్తంగా 120 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి ఆర్జీ-3 డివిజన్ నెంబర్‌వన్ స్థానంలో ఉండగా 104 శాతం బొగ్గు ఉత్పత్తితో బెల్లంపల్లి ఏరియా రెండో స్థానం, 103 శాతం సాధించి మణుగూరు మూడో స్థానంలో నిలిచాయి. 19 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి అడ్ర్యాల ప్రాజెక్టు ఏరియా చివరి స్థానంలో నిలిచింది. బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన కోసం ఇన్సెంటివ్‌లు ప్రకటించినా ఉత్పత్తి ఊపందుకోలేదు. దీంతో రాబోయే 90 రోజుల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధించడానికి గడువు మాత్రమే ఉంది. వార్షిక అంచనాలకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం కష్టంగా ఉన్నట్లు భావిస్తున్నారు. కొన్ని ఏరియాలో లక్ష్యాల సాధనలో దూరంగా ఉండటంతో రాబోయే మూడు నెలల్లో వార్షిక ఉత్పత్తి లక్ష్య సాధన ఏవిధంగా సాధిస్తారనేది వేచి చూడాల్సిందే.

ఉత్పత్తిపై ప్రభావం చూపనున్న మేడారం సమ్మక్క జాతర

ఈసారి మేడారం సమ్మక్క జాతర ఈనెలాఖరులో ఉండటంతో కార్మికుల గైర్హాజర్ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. దీనికి ముందు వేములవాడ, కొండగట్టు, కొమురవెల్లి జాతరలకు కార్మిక కుటుంబాలు మొక్కులు చెల్లించేందుకు వెళ్లే అవకాశం ఉండటంతో కనీసం వారం రోజులు ఉత్పత్తిపై ప్రభావం చూపే అవకాశాలున్నాయి. దీంతో ఈసారి లక్ష్య సాధన అనుకున్న మేరకు సాధించే అవకాశాలు కష్టమేనని అంటున్నారు.



పంచ్ పడితే పతకమే!



- ❖ ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో రాణిస్తున్న తెలుగుతేజం
- ❖ సూపర్ బాక్సింగ్ లీగ్‌లో ఉత్తమ ప్రతిభ
- ❖ దేశసేవ చేస్తూనే క్రీడల్లో రాణిస్తున్న జవాన్
- ❖ ఒలింపిక్స్ పతకమే లక్ష్యమంటున్న వెంకటేశ్వర్లు



సాధించిన పతకాలతో వెంకటేశ్వర్లు..

ఎక్కడో మారుమూల తండాలో పుట్టిన ఆ యువకుడు అంతర్జాతీయ స్థాయి బాక్సర్‌గా ఎదిగాడు. దేశసేవ కోసం సైనికుడైనా.. తాను నేర్చుకున్న బాక్సింగ్‌ను వదల్లేదు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలం డొక్కలబావి తండాకు చెందిన సఫావత్ వెంకటేశ్వర్లు ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మన రాష్ట్రానికి పతకాల పంట పండిస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు.

- తిరుమలగిరి నుంచి అశోక్

ఆర్మీలో పనిచేస్తూనే..

నల్లగొండలోని మార్కోని ఐటీఐ కళాశాలలో చదువుతున్న సమయంలోనే బాక్సింగ్ వైపు మళ్లాడు వెంకటేశ్వర్లు. అప్పట్లో వన్‌టౌన్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న జిలానీ.. వెంకటేశ్వర్లుకు అండగా నిలిచారు. చదువుకు అవసరమైన పుస్తకాలతోపాటు, బాక్సింగ్ కోచింగ్‌కు అన్ని విధాలా సాయం చేశారు. దీంతోపాటు మల్లేష్ మాస్టర్ వద్ద కోచింగ్‌తో మిషన్ ఆన్ రింగ్‌గా మారాడు. వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు గెలిచే స్థాయికి ఎదిగాడు. రెండుసార్లు ప్రొఫెషనల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచ చాంపియన్ అయిన అమీర్‌ఖాన్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నాడు వెంకటేశ్వర్లు. రక్షణ శాఖలో జవాన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు, సెలవుల్లో బాక్సింగ్‌లో శిక్షణ తీసుకుంటూ వివిధ వేదికలపై రాణిస్తున్నాడు.

అంతర్జాతీయ స్థాయికి..

✧ ఇటీవల ఢిల్లీలో జరిగిన సూపర్ బాక్సింగ్ లీగ్‌లో 57.5 కేజీల కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించాడు. సినీనటులు సునీల్‌శెట్టి, రాణాల బాహుబలి బాక్సింగ్ టీమ్‌లో దక్షిణ భారతదేశం నుంచి ప్రాతినిథ్యం వహించిన ఏకైక ఆటగాడిగా గుర్తింపు పొందాడు.

✧ మూడుసార్లు ఆలిండియా నేషనల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించాడు. 2013లో తమిళనాడు కాట్‌పాడ్‌లో సౌత్‌జోన్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ పొందాడు.

✧ వెస్ట్‌బెంగాల్ దుర్గాపూర్‌లో జరిగిన ప్రెసిడెంట్ కప్‌లో ప్రతిభ చూపాడు.



ప్రొఫెషనల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి 15 నుంచి 30 వరకు బ్యాంకాక్‌లో 52 కేజీల విభాగంలో జరిగే ట్రైనింగ్ కమ్ ఫైట్‌కు అర్హత సాధించాడు వెంకటేశ్వర్లు. ఈ పోటీల్లో దేశం తరపున కేవలం ఇద్దరికి మాత్రమే చోటు దక్కింది. వెంకటేశ్వర్లు ట్రైనింగ్ కమ్ ఫైట్‌లో విజయం సాధించాలని ఆశిద్దాం.



> “ద్రాక్ష అధికంగా సాగయ్యే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ముఖ్యంగా ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తృతంగా పండించే వారు. అయితే కొన్నేళ్లుగా రైతులు ద్రాక్ష సాగుకు దూరంగా జరుగుతూ వస్తున్నారు.

> ఐదారేళ్ల క్రితం వరకు ఇక్కడి ద్రాక్షను విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. ఇప్పుడు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అందని ద్రాక్ష!

రాష్ట్రంలో గణనీయంగా తగ్గిపోయిన ద్రాక్ష సాగు.. సంక్రాంతి తర్వాత మార్కెట్‌లోకి మహారాష్ట్ర సరుకు

గజ్వేల్ నుంచి యెన్నెళ్లి సురేందర్:

తెలంగాణలో ద్రాక్ష సాగుకు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలే ఆధారం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా కొంత విస్తీర్ణం సాగయ్యేది. మొత్తంగా యేటా 50వేల ఎకరాలకుపైగా తోటలు సాగులోకి వచ్చేవి. ప్రత్యేకించి ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గం ద్రాక్ష సాగులో సింహభాగాన్ని ఆక్రమించేది. విదేశాలకు ఎగుమతి చేసే సీడ్‌లెస్ థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు ఈ ప్రాంత రైతులు ప్రధానంగా సాగుచేసేవారు. విదేశాలకే కాకుండా కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు కూడా ద్రాక్ష ఎగుమతయ్యేది. కానీ ఈ ఏడాది దిగుమతి చేసుకోవాల్సిందే.

మహారాష్ట్ర నుంచి 'ద్రాక్ష'..

మహారాష్ట్రలో జనవరి మొదటి వారం నుంచి తోటలు కోతకు వస్తుంటాయి. తెలంగాణ జిల్లాల్లో ఫిబ్రవరి చివరి వారంలో కోతకు వస్తాయి. ఒకవేళ ఇక్కడ అడపాదడపా థామ్సన్, తాజ్‌గణేష్ రకాలు సాగు చేసినా అవి గోళీల్లా గుండ్రంగా ఉంటాయి. కానీ మహారాష్ట్రలో సూపర్ సొనాక, మానిక్‌చమన్ లాంటి రకాలు చిటికన వేలు ఆకారంలో ఉండి మార్కెట్‌లో వినియోగదారుల్ని బాగా ఆకర్షిస్తున్నాయి. వీటి దెబ్బకు మన ద్రాక్ష తట్టుకోలేదు.

గణనీయంగా పడిపోయిన సాగు విస్తీర్ణం

2007, 2008 సంవత్సరాల్లో వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా కోట్లల్లో నష్టపోయిన రైతులు ద్రాక్ష సాగంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది. తెలంగాణలో అప్పట్లో 50,000 ఎకరాలకుపైగా ద్రాక్ష తోటలు సాగులోకి వస్తే... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా, రంగారెడ్డి జిల్లా కలుపుకొని వెయ్యి ఎకరాలు కూడా సాగులోకి రావడం లేదు. ద్రాక్షతోటల స్థానంలో కాస్త లాభసాటిగా ఉండే కూరగాయల సాగుపై దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత మహారాష్ట్ర సరుకు మార్కెట్‌లోకి వచ్చే అవకాశముంది. ఈ ఏడాది కిలో ధర రూ.60 వరకు పలకనుందని అంచనా.

> ఉదాహరణకు గజ్వేల్ నియోకవర్గంలో 2008లో **1500** ఎకరాల్లో ద్రాక్ష సాగులో ఉండగా అది 2009, 2010లో **150** ఎకరాలకు తగ్గిపోయింది. 2013–14లో **40** ఎకరాలకు పడిపోయింది. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి మెదక్ జిల్లా మొత్తంగా చూస్తే సాగులో ఉన్నది వంద ఎకరాల్లోపే. ఇక్కడ తొమ్మిదేళ్లక్రితం మూడు వేల ఎకరాల్లో 'ద్రాక్ష' సాగైంది.

2006 వరకు ఓకే.. ఆ తర్వాతే..

ఎకరా ద్రాక్ష తోట సాగు చేయాలంటే పదేళ్ల క్రితం కూలీలు, ఎరువులు, ఫంగీసైడ్స్, ఇతర అవసరాలు కలుపుకొని రూ. రెండు లక్షల వరకు పెట్టుబడి అయ్యేది. ప్రస్తుతం ఇది రెట్టింపైంది. ఇంత భారీ పెట్టుబడి పెట్టినా 2006 వరకు రైతులు లాభాలే గడించారు. 2007 నుంచి ద్రాక్ష తోటల సాగుకు సంబంధించి సీను ఒక్కసారిగా మారిపోయింది. ద్రాక్షతోటలు సాధారణంగా జనవరి రెండో వారం నుంచి ఏప్రిల్ నెలలో కోతకు వస్తుంటాయి. ఈ క్రమంలో 2007, 2008 సంవత్సరాల్లో సరిగ్గా కోతల సమయాల్లోనే అకాల వర్షాలు కురిశాయి. 2008లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. మార్చి 23 నుంచి 31 వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఈ పరిణామం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు మండలాల్లోనే కాకుండా రాష్ట్రంలో సాగవుతున్న ద్రాక్ష తోటలకు ఫంగస్ సోకి పళ్లన్నీ విషతుల్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

మహారాష్ట్రలో ప్రభుత్వం అండ..

మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి ద్రాక్ష రైతులను ప్రోత్సహిస్తున్నది. కొత్తగా ద్రాక్ష సాగుకు సిద్ధమయ్యే రైతులకు బ్యాంక్ రుణం, ఫంగీసైడ్స్, ఫెస్టిసైడ్స్, ఆధునిక పరికరాలు, పందిరి అల్లడానికి వైరు, డ్రిప్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నది. ఒక వేళ రైతులు నష్టపోతే ఎకరాకు రూ. లక్ష వరకు పరిహారాన్ని అందిస్తున్నది. అంతేకాకుండా బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యూవల్ చేస్తున్నది. వీటన్నింటికి తోడు రైతులకు మంచి మార్కెటింగ్ సౌకర్యాన్ని సైతం కల్పిస్తోంది.

వెండితెర



తెలుగు:
ఆక్సిజన్: మహేశ్వరి, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), లచ్చి: విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). జవాన్: దుర్గా, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), ఖాకీ: శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), సప్తగిరి ఎల్ఎల్బీ: శ్రీపూర్ణ (కొత్తగూడెం), గృహం: వేణుగోపాల్ (పాల్వంచ), లండన్ బాబులు శాంతి, (పాల్వంచ), తొలి పరిచయం: పరమేశ్వరి (కొత్తగూడెం)


కేసీఆర్‌ది నియంత పాలన

సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్‌పాషా


మాట్లాడుతున్న సాబిర్‌పాషా

సూపర్‌బజార్(కొత్తగూడెం): అధికార దాహంతో సీఎం కేసీఆర్ నియంతపాలన సాగిస్తున్నారని, ఆయనకు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబిర్‌పాషా అన్నారు. చుంచుపల్లి మండలం గరీబ్‌పేట గ్రామపంచాయితీ మేషన్‌కాలనీలో మంగళవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడున్నరేళ్ల టీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. సమావేశంలో విజయ్ నాయకులు కంచర్ల జమలయ్య, ఎస్‌కే. ఫహీమ్‌ఖాన్, కొండయ్య, భాస్కర్, సత్యనారాయణ, రోజ, శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వరస్వామి కల్యాణం


వెంకటేశ్వరస్వామికి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కొత్తగూడెంటౌన్: లక్ష్మీ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరసావమి కల్యాణాన్ని కన్నుల పండువగా మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కల్యాణ వేడుకలు మధ్యాహ్నం వరకు జరిగాయి. వేదపండితులు దిండిబొట్ల రామానుజ కుమార శర్మ, దత్తాత్రేయలతో పాటు ఐదుగురు పూజారులు వేదమంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం నిర్వహించారు. శ్రీ చండీ సర్వజ్ఞ పీఠం ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను పూజారి దిండిబొట్ల రామానుజ కుమార శర్మ ఆవిష్కరించారు. కొత్తూరి రమేష్ పాల్గొన్నారు.

బర్దన్ ఆశయ సాధనకు కృషి చేయాలి


నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

పాల్వంచ: సీపీఐ జాతీయ కార్యదర్శిగా పనిచేసిన ఏబీబర్దన్ ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. మంగళవారం బర్దన్ 2వ వర్ధంతి పురస్కరించుకుని సీపీఐ కార్యాలయం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు కొమ్మవరపు ఆదాం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అన్నారపు వెంకటేశ్వర్లు, బాగం రాంప్రసాద్, శ్రీరాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సూపర్‌బజార్(కొత్తగూడెం): సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి బర్దన్ అశయాలకు పార్టీ శ్రేణులు పురంకితంకావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా పిలుపునిచ్చారు. బర్దన్ రెండో వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం చుంచుపల్లి మండలం మేషన్‌కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, విజయ్, ఎస్‌కే ఫహీం, కొండయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

జూలూరుపాడు: ఏబీ బర్దన్ ఆశయ సాధనకు యువత ఉద్యమించాలని సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం 2వ వర్ధంతిని జూలూరుపాడులో నిర్వహించారు. వెంకటేశ్వర్లు, ఎస్‌కే.నాగుల్‌మీరా, యల్లంకి మధు, చింతా స్వరాజ్‌రావు, దేవినేని జనార్దన్, ఎస్‌కే.చాంద్‌పాషా పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

పాల్వంచ: విద్యుత్ ఉద్యోగులకు ఒక ఇంక్రిమెంట్ ఇవ్వడం పట్ల రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కేటీపీఎస్ అంబేడ్కర్ సెంటర్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డోలి శ్రీనివాసరావు, జెన్‌కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్, మధు, కాంతయ్య, కోటేశ్వరరావు, కృష్ణమూర్తి, ధనయ్య, రాజేష్ బాబు, రమేష్, జేమ్స్, బి.శ్రీను, రాంబాబు, పాల్గొన్నారు. టీఆఆర్ఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీపీఎస్ 5వ దశ డీఈ శ్రీనివాసరావు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు కట్టా మల్లిఖార్జున్, షమీర్, కన్నయ్య, వెంకట కృష్ణయ్య, భవాని, సందీప్, దిలీప్, సాగర్, శంకర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫొటో ఆల్బమ్ అందజేత


కలెక్టర్‌కు ఫొటో ఆల్బమ్‌ను అందిస్తున్న దృశ్యం

కొత్తగూడెంరూరల్: పట్టణ ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దివంగత అమర్‌రాజ్ తీసిన ఫొటోలను సేకరించి, ఆల్బమ్‌ను జిల్లా ఫొటోగ్రాఫర్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు మంగళవారం అందచేశారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలైన పర్ణశాల, భద్రాచలం, కిన్నెరసాని వంటి ప్రాంతాల్లో అమర్‌రాజ్ తీసిన ఫొటోతో కలిపి ఆల్బమ్‌ను తయారు చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. కలెక్టర్‌తో పాటు డీఎస్పీ ఎస్.ఎం.అలీకి ఆల్బమ్‌ను అందించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు డి.రాజ్‌కుమార్, మస్తాన్, జోసఫ్‌పాల్, పి.జి.శ్రీను, శంకర్, ప్రవీణ్, దేవి శ్రీను, చోటు, వాహబ్, ప్రేమ్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు


బొకే అందిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

కొత్తగూడెంరూరల్: సచివాలయంలో విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పూల రవీందర్‌లకు పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి వెంకటేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై వారితో చర్చించారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు

కొత్తగూడెంరూరల్: కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఎస్సీ ఎస్ఎం అలీ, త్రీటౌన్ సీఐ షకూర్, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణలను కలిసి పూల బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళ్యాణి రామకృష్ణ, రంజిత్, గద్దల కోటేశ్వరరావు, ముత్వరపు జానకిరామ్, ధర్మ తదితరులు ఉన్నారు.

దీక్షలను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న గురునాథం

జూలూరుపాడు: పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ తలపెట్టిన ఉపవాస దీక్షలను జయప్రదం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెంగల గురునాథం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గార్లపాటి రాంబాబు, నాయకులు సిద్దెల వెంకన్న, కాకటి గోపి, నేలాల నరసింహారావు, గోలి నరసింహారావు, చెంగల కృష్ణారావు, గార్లపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు అవగాహన సదస్సు

కొత్తగూడెంఅర్బన్: పోస్టాఫీసు సెంటర్‌లోని సుబోధిని కోచింగ్ సెంటర్‌లో బుధవారం ఉచిత అవగహన సదస్సు ఏర్పాటు చేశామని కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎం.వి. కాళేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9912796617ను సంప్రదించాలన్నారు.

లైన్‌మెన్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ ట్రాన్స్‌కో విడుదల చేసిన జూనియర్ లైన్‌మెన్ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులకు మేదరబస్తీలోని అంబేడ్కర్ ఐటీఐలో క్వాలిఫైడ్ ట్రైనింగ్ వారిచే 5 నుంచి వారం రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఐటీఐ కరస్పాండెంట్ కె.కుమార్ తెలిపారు. వివరాలకు 9949737369ను సంప్రదించాలన్నారు.

బిషప్ కాంతారావుకు సన్మానం

పాల్వంచరూరల్: బిషప్ మోకాళ్ల కాంతరావును నూతన సంవత్సర సందర్భంగా ఉల్వనూరులో మంగళవారం గిరిజనులు, పాస్టర్లు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమలో ట్రైబల్ పాస్టర్ మోషే. మోహన్, జగ్గారావు, సిపోరా, జ్యోతి, రమాదేవి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల జిల్లా ఉపాధ్యక్షుడిగా అప్పారావు



సుజాతనగర్: గ్రామీణ వైద్యుల సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గూని అప్పారావు ఎన్నికైనారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో అప్పారావును ఎన్నుకున్నారు. అప్పారావు ఎంపిక పట్ల రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్లారావు, హరిప్రసాద్, ఫారుఖీ, సాంబశివరావు, వైద్యులు పోటు రాఘవరావు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

'అనుబోస్'లో అనుసంధాన్ 2కే18

పాల్వంచ: అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో వార్షికోత్సవంలో భాగంగా నాలుగు రోజులు పాటు జరగనున్న అనుసంధాన్ 2కే18 సాంస్కృతిక, క్రీలను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్మెన్ భరత్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలు కూడా ముఖ్యమ న్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ సుబ్బారావు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమ్మెనోటీసు

పాల్వంచరూరల్: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉల్వనూరు, జగన్నాథపురం ప్రాథమిక అరోగ్యకేంద్రాల్లో పనిచేస్తున్న ఆశవర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయా ఆస్పత్రుల వైద్యులకు సమ్మెనోటీసులు ఇచ్చారు. శ్రీధర్ జి.రాజు, ఆశాలు సక్కుబాయి, పుష్పామాల, సుజాత, కౌసల్య, రమాదేవి పాల్గొన్నారు.

నిరుపేదలకు దుస్తుల పంపిణీ

జూలూరుపాడు: క్రీస్తు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ నూతన సంవత్సరం సందర్భంగా నిరుపేదలకు బ్రదర్ సమూయేల్‌రాజ్, పాస్టర్ రామ్‌చంద్రపాల్ దుస్తులు అందజేశారు. జయపాల్, దానియేలు, ఆనందరావు పాల్గొన్నారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల






సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

$\Delta PQB, \Delta CDB$ల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

$\Delta PQD \sim \Delta ABD$

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= $4x-3$, AE=$8x-7$, BD= $3x-1$, CE= $5x-3$ అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

$\angle B = 90^0$ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

$\therefore$ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

$\therefore AB = 13$ సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,

AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$


$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. $2\sqrt{a}$ సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ - ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically


అంకెలు కలపండి రంగులు వేయండి





కనుక్కోండి


పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →



గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





'సీతారామ' భూసేకరణ

పూర్తి చేయండి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ జోషి





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జేసీ (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ జోషి

సాక్షి, కొత్తగూడెం: సీతారామ ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా భూ సేకరణను వేగవంతంగా నిర్వహించి, పూర్తి చేయాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్‌కె.జోషి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్‌తో సీతారామ ప్రాజెక్ట్ పనులు, భూ సేకరణ నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం భూసేకరణపై నివేదించారు. ఇప్పటివరకు రూ.17 కోట్లు చెల్లించాల్సి ఉందని, మరో రూ.50 కోట్లు అవసరం ఉంటుందని పేర్కొన్నారు. తద్వారా 600కు పైగా ఎకరాలకు భూ సేకరణ జరిపించవచ్చునని కలెక్టర్ వివరించారు. అనంతరం జిల్లా ఇంజనీరింగ్ అండ్ చీఫ్ సుధాకర్ మాట్లాడుతూ..రూ.150 కోట్లతో పనులు చేపట్టామని, 8 ప్యాకేజీలుగా తీసుకోగా, 4 ప్యాకేజీల పనులు ముమ్మరం చేశామని, అటవీ అనుమతులు రాగానే ఇక వేగవంతం చేస్తామని వివరించారు. భూ సేకరణ వివరాలు గ్రామస్థాయిలో తెలిసేలా ప్రకటనలు ఇవ్వాలని, మార్చి 31లోగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ జోషి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఎం.రాంకిషన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ కుసుమ కుమారి, సీతారామ ప్రాజెక్ట్ ఈఈ బాబూరావు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రికి మోక్షం

గిరిజన ఆశ్రమ పాఠశాలలకు నిధుల కేటాయింపు



ఆడుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు (ఫైల్)



క్రీడా సామగ్రి (ఫైల్)

ఇల్లెందు: గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల క్రీడా సామగ్రికి నిధులు కేటాయింపు జరిగింది. ఇంతకాలం ప్రత్యేక నిధులు లేక, ప్రోత్సాహం కరువై విద్యార్థులు పడిన ఇబ్బందులు తొలగిపోనున్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 86 ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. భద్రాచలం, ఇల్లెందు, పాల్వంచలో ఏటీడబ్ల్యూఓ కార్యాలయాలున్నాయి. 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సుమారు 21వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ముఖ్యంగా ఆశ్రమ పాఠశాలల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్‌లో రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో లాంటి ఆటలు ఆడే అవకాశం ఉంది. అయితే ఇందుకు సంబంధించిన క్రీడా సామగ్రి పూర్తి స్థాయిలో లేదు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో క్రీడా సామగ్రి కోసం ఒక్కో పాఠశాలకు రూ. 50వేలు నిధులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన క్రీడామెటీరియల్‌ను సమకూర్చి, క్రీడామైదానం అభివృద్ధి చేయాల్సి ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో గిరిజన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్లు క్రీడలకు నిధులు కేటాయించాలని నిర్ణయించారు. చదువుతో పాటు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు తగిన ప్రోత్సాహం అందించాలని, క్రీడల్లో తర్ఫీదు కోసం నిధులు కేటాయించాలని సూచించారు. దీంతో అన్ని ఆశ్రమ పాఠశాలలకు రూ.50 వేల క్రీడా సామగ్రి రాబోతోంది. భవిష్యత్‌లో 86 ఆశ్రమ పాఠశాలలకు క్రీడా మెటీరియల్ సమకూరే అవకాశం కనిపిస్తోంది.

ఇక మరింత దృష్టి..

ఐటీడీఏ పరిధిలోని హాస్టళ్లను ఇప్పటికే ఆశ్రమ పాఠశాలలుగా మార్పు చేశాం. మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్నాం. పక్కా భవనాల ఏర్పాటు, సకల సదుపాయాలు కల్పిస్తున్నాం. క్రీడా మెటీరియల్ అందజేయనున్నాం. ఒక్కో పాఠశాలకు రూ.50 వేల విలువ గల సామగ్రి అందజేసే అవకాశం ఉంది.

– సీహెచ్.రామ్మూర్తి, ఐటీడీఏ డీడీ, భద్రాచలం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- సీఎం ద్వారా కేంద్రానికి రైతు సమస్యల నివేదన
- ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



తాటి వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న పామాయిల్ రైతు సంఘం నాయకులు

దమ్మపేట: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం ఇదని ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా బిందు సేద్యంపై విధించిన జీఎస్టీని తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శీమకుర్తి వెంకటేశ్వరరావు, సుంకవల్లి వీరభద్రం ఆధ్వర్యంలో మంగళవారం దమ్మపేటలో పామాయిల్ రైతులు తాటి వెంకటేశ్వర్లును కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పామాయిల్ రైతులు పలు సమస్యలను వివరించారు. పామాయిల్ తోటల మధ్య నుంచి విద్యుత్ లైన్లు వెళ్లటం వల్ల పామాయిల్ గెలలు, మట్టలను నరికే సమయాల్లో విద్యుత్ సరఫరాలో షార్టేజ్ వస్తోందని వారు తాటికి వివరించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ లైన్లు తోటల పక్కకు మార్చటానికి అయ్యే ఖర్చులను రైతులు స్వచ్ఛందంగా భరించేందుకు ముందుకు వస్తున్నారని, కాని విద్యుత్ శాఖ విధించే షిఫ్టింగ్ చార్జీలను రైతులు భరించే పరిస్థితి లేదని వారు వాపోయారు. అశ్వారావుపేటలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేయడం, అశ్వారావుపేటలో ఫ్యాక్టరీ సామర్థ్యం పెంచి ఆధునీకరించడం వల్ల ఓయూఆర్ శాతం పెరిగిందని వారు వివరించారు. తెలంగాణాలో పామాయిల్ పంట టన్ను ఎస్యూర్ ధరగా రూ .10 వేలుగా నిర్ణయించేలా చర్యలు తీసుకోవాలని రైతులు విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా కేంద్రానికి నివేదిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, పామాయిల్ రైతు సంఘం మండల అధ్యక్షుడు దారా తాతారావు, రాష్ట్ర డైరక్టర్లు తలసిల ప్రసాద్, కొల్లు వెంకటరమణ, దారా యుగంధర్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు జేకేవీ రమణారావు, పోతినేని శ్రీరామవెంకటరావు, యార్లగడ్డ బాబు, పానుగంటి రాంబాబు తదితరులున్నారు. అనంతరం రైతులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.

న్యూస్‌బాక్స్

సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి



ఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ

దమ్మపేట:విద్యా, ఉపాధ్యాయ రంగాల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉందని పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబయ్య, మాధవరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్ ఎంఈఓ కీసరి లక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కేఆర్‌సీ ప్రసాద్, గోలి వెంకటేశ్వరు, ఎస్ పార్థసారథి, ఎస్‌కే నాగుల్‌మీరా, ఎన్ బుచ్చయ్య, ఎస్ బాలాజీ, చలపతిరావు, విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రవల్లిక మృతికి పీఆర్‌టీయూ సంతాపం

దమ్మపేట: మండల పరిధిలోని నెమలిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యా వలంటీర్‌గా పనిచేస్తూ పాఠశాలలోనే దారుణహత్యకు గురైన ఊటుకూరి మీనా ప్రవల్లిక మృతి విద్యారంగానికి తీరనిలోటని పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కేఆర్‌సీ ప్రసాద్, గోలి వెంకటేశ్వర్లు(జీవీ) తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం దమ్మపేటలో నిర్వహించిన ఆ సంఘం సమావేశం ప్రవల్లిక మృతికి సంతాపం వ్యక్తం చేసింది. సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న ఇలాంటి పాశవిక చర్యలను తమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్. సాంబయ్య, పీ మాదవరెడ్డి, నాయకులు ఎస్.పార్థసారథి, ఎస్కే నాగుల్‌మీరా, ఎన్. బుచ్చయ్య, ఎస్.బాలాజీ, ఎస్. చలపతిరావు, విజయశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ రుణాలు అందించాలి: సీపీఎం

ములకలపల్లి: వ్యవసాయ సహకార సంఘంలో పెండింగ్‌లో ఉన్న రుణాలు వెంటనే రైతులకు అందించాలని సీపీఎం మండల నాయకులు రావూజ అన్నారు. మంగళవారం ములకలపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మొదటి సీజన్‌లో రైతులకు అందించాల్సిన పంట రుణాలు ఇంకా అందించలేదన్నారు. అర్హులను ప్రకటించి నేటికి నెలరోజులు కావొస్తున్నా రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో చాల మంది రైతులు రబీ సీజన్‌కు బయట దళారుల వద్ద వడ్డీలకు నగదు తీసుకొచ్చి వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. కావున పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊకంటి రవి, పద్మావతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి సాగుకు సబ్సిడీ ప్రతిపాదన



వివరాలు తెలుసుకుంటున్న వ్యవసాధికారి

అశ్వారావుపేటరూరల్: కొబ్బరి తోటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ అందిస్తుందని, సబ్సిడీ మంజూరు కోసం బోర్డుకు ప్రతిపాదన చేస్తున్నట్లు అశ్వారావుపేట ఉద్యాన శాఖ క్లస్టర్ స్థాయి అధికారి వలపర్ల ఉదయ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్న కొబ్బరి తోటలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి వివరాలను నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కొబ్బరి బోర్డు ద్వారా రైతులకు సబ్సిడీ అందిస్తుందని, ఒక హెక్టారు తోటకు రూ.3200 నగదును అందిస్తుందన్నారు. ఈ సబ్సిడీను రైతులకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో రెండేళ్లపాటు జమ చేస్తుందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఏడాది నుంచి కొబ్బరి సాగు చేస్తున్న రైతులకే ఈ సబ్సిడీ మంజూరు అవుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని రైతులు కొబ్బరి తోటలను సాగు చేసుకోవాలని ఆయన సూచించారు.

పూలే అవార్డుకు రామారావు ఎంపిక



దమ్మపేట: మండల పరిధిలోని శ్రీరాంపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాజులపాటి రామారావు (మాస్టారు) సావిత్రీబాయి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. సావిత్రీ బాయి పూలే 187 జయంతి సందర్భంగా సావిత్రీబాయిపూలే ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఈ అవార్డులు ఇచ్చి సత్కరిస్తుంది. దీనిలో భాగంగా విద్యాశాఖలో ఉపాధ్యాయుడిగా రామారావును ఈ అవార్డుకు ఎంపిక చేశారు. 2017లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు పొందిన రామారావు రాష్ట్ర స్థాయిలో సావిత్రిబాయిపూలే అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని యూటీఎఫ్ నాయకులు తిరుపతిరావు, రావెళ్ల రమేష్ కుమార్ అభినందించారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా నేడు అవార్డు స్వీకరించనున్నారని వారు తెలిపారు. సావిత్రి బాయి పూలే అవార్డుకు రామారావు ఎంపిక కావడం పట్ల ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, నాగుపల్లి ఉపసర్పంచ్ కందిమళ్ల నాగప్రసాద్, ఎల్లిన రాఘవరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శైల, జగపతి, రాజేశ్వరరావు, జయరాజ్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావులు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

అశ్వారావుపేటరూరల్: రోడ్డు ప్రమాదంలో ఓ ద్విచక్రవాహనదారుడికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం జరిగింది. మండల పరిధిలోని నారాయణపురం–వినాయకపురం గ్రామాల మధ్య లోతువాగు వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోయింది. దాంతో కేసప్పగూడేనికి చెందిన అల్లాడి వీరాస్వామికు తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన క్షత గాత్రున్ని స్థానికులు వినాయకపురం పీహెచ్‌సీకి తరలించారు.

వడ్లగూడెంలో అన్నదానం



వడ్లగూడెం శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం

దమ్మపేట: మండల పరిధిలోని ముష్టిబండ శివారు వడ్లగూడెం శ్రీదుర్గామల్లేశ్వరిస్వామి వారి ఆలయం (శివాలయం) వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెలా పౌర్ణమి రోజున ఆలయ ఆవరణలో దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆలయం ఆనవాయితి. మంగళవారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని విశ్రాంత ఇంజినీరు దన్నపునేని శ్యావసుందరరావు దంపతులు ఏర్పాటు చేశారు. దీన్ని ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గంగాధరరావు, ఐసీడీఎస్ రెండు జిల్లాల పర్యవేక్షకురాలు తూతా నాగమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముష్టిబండ, సాయన్నరావుపాలెం, వడ్లగూడెం, మొద్దులగూడెం, నాయుడుపేట, ఆసన్నగూడెం గ్రామాలతో పాటు, పశ్చిమగోదావరి జిల్లా సీతానగరం, చింతంపల్లి, పట్టాయిగూడెం తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.



వెండితెర



తెలుగు
ఎంసీఏ: సాయిసుమన్ అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30. **2 కంట్రీస్:** బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30, వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30,9.30;

‘మూకమామిడి’ పనులు త్వరలో ప్రారంభిస్తాం

ములకలపల్లి: మూకమామిడి ప్రాజెక్ట్ మారమతుల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని మూకమామిడి ప్రాజెక్ట్‌ను ఆయన పరిశీలించారు. ఎన్నో రోజులుగా రైతులు కోరతున్న ప్రాజెక్ట్ పనులు, కాలువల మరమ్మతులు చేపట్టి వ్యవసాయ రైతులకు రెండు పంటలకు నీరందిస్తామన్నారు. ఈ ప్రాజెక్ట్ పనుల కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ పొంగులేటి సహకారంతో రూ. 9.14 కోట్లు మంజూరయ్యాన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, మార్కెట్ చైర్మన్ లక్ష్మి, రామకృష్ణ, పాల్గొన్నారు.


ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

ఎల్ఈడీ లైట్ల వితరణ

అశ్వారావుపేట: పేరాయిగూడెం పంచాయతీకి స్థానిక కెమిలాయిడ్స్ పరిశ్రమ మేనేజర్ సుబ్రమణ్యం 20 ఎల్ఈడీ బల్బులను మంగళవారం పరిశ్రమ ఆవరణలో వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నార్లపాటి సత్యవతి, తహసీల్దార్ యలవర్తి వెంకటేశ్వర్లు, సీఐ అబ్బయ్య, ఉప సర్పంచ్ మిండా హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మద్యపాన నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని గాండ్లగూడెంలో తలపెట్టిన సంపూర్ణ మద్యపాన నిషేదానికి గ్రామస్తులు, దుకాణదారులు సహకరించాలని మద్యపాన నిషేద కమిటీ బాధ్యులు కోరారు. గ్రామంలో మద్యపాన నిషేదంపై మంగళవారం ఇంటింటికి, దుకాణాలదారుల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతుండటంతో యువత, పెద్దలు, వృద్ధులు అనారోగ్యానికి గురి కావడంతోపాటు, ఆర్థికంగా నష్టపోతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మద్యపాన నిషేదాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మాలోతు అర్జున్, సభ్యులు అక్కిరిపల్లి సత్తిబాబు, భూక్యా సురేష్, భూక్యా శ్రీరాంమూర్తి, మంగారావు, మాలోతు అలీబాబు, భూక్యా లక్ష్మీ, రాములమ్మ, జగదీష్ తదితరులు ఉన్నారు.

ప్రక్షాళన వేగవంతం చేయాలి

అశ్వారావుపేట: భూ రికార్డుల ప్రక్షాళన వేగవంతం చేయాలని రెవెన్యూ సిబ్బందిని తహసీల్దార్ యలవర్తి వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి డిజిటల్ పాసు పుస్తకాలు పంపిణీ చేయనున్న నేపథ్యంలో ఇప్పటి వరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్ చేయాలని సూచించారు. రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా ఉండేవిధంగా అంతా పారదర్శకంగా ప్రక్షాళన నిర్వహించాలని సూచించారు.

భూ ప్రక్షాళన పూర్తి: తహసీల్దార్

చంద్రుగొండ: ప్రభుత్వం పకడ్బందీగా చేపట్టిన భూప్రక్షాళన కార్యక్రమాన్ని మండలంలో పూర్తి చేశామని తహసీల్దార్ కనకదుర్గ తెలిపారు. తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వివరాలు చెప్పారు.10 రెవెన్యూ గ్రామాల పరిధిలో 28,848 ఎకరాల భూమి ఉందన్నారు. అందులో 9,916 ఎకరాలు వ్యవసాయ భూమి, 794.37 ఎకరాలు వ్యవసాయానికి పనికిరాని భూమి, 877.05 ఎకరాలు ఎసైన్‌మెంటు భూమి, 1,819.16 నద్దినాల, 10,447.06 ఎకరాల అటవీభూములు, 50 ఎకరాల దేవాదాయ భూములు, 5.02 వక్ఫ్ భూములు ఉన్నట్లు ఆమె వివరించారు. మండలంలో 4,311.06 ప్రభుత్వ భూమి ఉందన్నారు.

అటవీశాఖ ప్లాంటేషన్‌లో టేకు చెట్లు నరికివేత

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని రామన్నగూడేనికి సమీపంలోని లంకాలపల్లి వద్ద 573 ఎకరాల భూముల్లో అటవీ శాఖ చెందిన టేకు ప్లాంటేషన్‌తోపాటు, టీఎస్ఎఫ్‌డీసీకు చెందిన వెదురు తోటలు ఉన్నాయి. ఫారెస్ట్, ఎఫ్‌డీసీల ఆధీనంలో ఉన్న ఈ భూములు రామన్నగూడేనికి చెందిన పూర్వపు పట్టా భూములు అని, ఈ భూములను జాయింట్ సర్వే చేసి తక్షణమే అప్పగించాలని గ్రామానికి చెందిన 107 గిరిజన కుటుంబాలు కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ భూములకు సంబంధించిన అన్ని ఆధారాలు గిరిజనుల వద్ద ఉండటంతో 2012వ సంతవ్సరంలో అప్పటి ఉమ్మడి కలెక్టర్ సిద్దార్థ జైన్ సర్వే చేసి రెవెన్యూ భూములను అప్పగించాలని లిఖిత పూర్వకంగా ఆదేశించారు. కాని ఆ నాటి నుంచి దీనిపై జాయింట్ సర్వే నిర్వహించకపోవడంతో గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మంగళవారం రామన్నగూడేనికి చెందిన గిరిజనులు పెద్ద సంఖ్యలో అటవీ శాఖ ఆధీనంలో ఉన్న టేకుప్లాంటేషన్‌లోకి వెళ్లి గొడ్డళ్లతో ప్లాంటేషన్ ఉన్న టేకు చెట్లను నరికివేయడంతో ఉద్రిక్తత నెలకొంది. అడ్డుకునేందుకు ప్రయత్నించిన అటవీ శాఖ సిబ్బందితో వాగ్వాదం పడ్డారు. అధిక సంఖ్యలో ప్లాంటేషన్ వద్దకు చేరుకున్న గిరిజనులంతా కలిసి ప్లాంటేషన్‌లోని సుమారు 50కు పైనే టేకు చెట్లను గొడ్డళ్లతో నరికివేశారు. కాగా తమకు ప్లాంటేషన్ ఉన్న భూములకు సంబంధించి అన్ని హక్కులతోపాటు పట్టాలు, పాస్ బుక్‌లు సైతం ఉండటంతో పాటు, నాటి కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ మా భూములు అప్పగించకుండా తాత్సరం చేస్తున్నారని కొంతమంది గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు జాయింట్ సర్వే చేసి భూములు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సమాచారం అందుకు అశ్వారావుపేట సీఐ అబ్బయ్య, ఫారెస్ట్ రేంజర్ ముక్తార్ హుస్సేన్‌లు ప్లాంటేషన్ వద్దకు చేరుకొని గిరిజనులతో చర్చలు జరిపి శాంతింపజేశారు. చివరికి సీఐ అబ్బయ్య అందోళన చేస్తున్న గిరిజనులతో మాట్లాడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని చెప్పడంతో వారంతా ప్రస్తుతానికి శాంతించారు.


రికార్డులను పరిశీలిస్తున్న సీఐ అబ్బయ్య, రేంజర్

‘డబుల్’ ఇళ్ల నిర్మాణాల పరిశీలన

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని అనంతారం పంచాయతీకు ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ ఇళ్ల నిర్మాణాలను మంగళవారం ఎంపీపీ బరగడ కృష్ణారావు, ఎంపీడీఓ శ్రీలలిత పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇళ్ల నిర్మాణాలు చేపట్టుతున్న కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణాలను నిర్ణిత సమయానికే పూర్తి చేయలన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తిగా నాణ్యత ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బరగడ కాంతమ్మ, ఐటీడీఏ ఏఈఈ శ్రీనివాస్, ఈవోఆర్డీ దేవరాజ్ ఉన్నారు.

ప్రభుత్వ విధానాలతో నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంది

ఎన్డీ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి

అశ్వారావుపేటరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తప్పుడు విధానాలతో రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని గుమ్మడవల్లిలో మంగళవారం పీవైఎల్ అశ్వారావుపేట మండల మహాసభ జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను కనీసం పట్టించుకోవడం లేదని, దాంతో ఎంతో మంది యవత ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యవత కోసం ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలను చేపట్టకపోవడం సిగ్గుచేటని, కనీసం సబ్సిడీ రుణాలు అందడం లేదన్నారు. దాంతో యువత దుర్భర జీవితాన్ని గడుపుతున్నట్లు వాపోయారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ఎన్నికల హామీలను విస్మరించి, ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. అనంతరం పీవైఎల్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా బాడిస లక్ష్మణ్‌రావు, ఉపాధ్యక్షుడిగా సోడెం ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా కుంజా అర్జున్, సహాయ కార్యదర్శిగా కంగాల వెంకటేష్, కోశాధికారిగా కారం మల్లేషతోపాటు మరో మంది సభ్యులతో కమిటీను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి గోగినపల్లి ప్రభాకర్, నాయకులు ఏ రాము, ఎస్ రామారావు, లక్ష్మణ్, కంగాల కల్లయ్య ు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెచ్చల రంగారెడ్డి

సంక్షిప్తం

ఆదివాసీల బహిరంగ సభ వాయిదా

చంద్రుగొండ: ఈ నెల 7వ తేదీన జూలూరుపాడులో నిర్వహించతలపెట్టిన బహిరంగ సభ వాయిదా పడినట్లు ఆదివాసీ యువశక్తి మండల కన్వీనర్ బొర్రా సురేష్ తెలిపారు. మండలంలోని బెండాలపాడులో మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభను 21వ తేదీన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బచ్చల రాము, పద్దం వెంకట్, తాటి భూషణం, కోంద్రు రాములు, మల్లం కృష్ణయ్య, కుంజా వెంకటేష్, కాకా లక్ష్మణరావు, బూరుగు నాగరాజు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సేవలు విస్తృత పరచాలి

అశ్వారావుపేట: మండలంలో బీఎస్ఎన్ఎల్ నాణ్యమైన సేవలు అందించాలని దిశ కమిటీ సభ్యుడు జక్కుల రాంబాబు సూచించారు. మంగళవారం స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ సందర్శించిన ఆయన సిబ్బందితో మాట్లాడారు. మండలంలోని మారుమూల గ్రామాల్లో ల్యాండ్‌లైన్ సేవలు సక్రమంగా పనిచేయడం లేదని, బీఎస్ఎన్ఎల్ త్రీజీ సేవలు కూడా సరిగా అందడం లేదని తెలియజేశారు. ల్యాండ్‌లైన్లను పునరుద్ధరించి సెల్ సేవలను పండువారిగూడెం, నారాయణపురం, మల్లాయిగూడెం ప్రాంతాల్లో ప్రారంభించాలని సూచించారు.

విద్యార్థులకు వితరణ

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఊసిర్లగూడెంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని , విద్యార్థులకు మంగళవారం ప్లేట్లు, గ్లాసులను వితరణగా అందించారు. వినాయకపురం పీహెచ్‌సీలో పనిచేస్తున్న టీ రేణుకాదేవి కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు ప్రసాదు చేతుల మీదుగా విద్యార్థులందరికీ ఉచితంగా ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాబురావు, సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న కొమరం ప్రసాద్

దమ్మపేట: ఏఐసీసీ అధ్యక్షుడు రాహూల్ గాంధీ నేతృత్వంలో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలందరూ సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కొమరం ప్రసాద్ కోరారు. మంగళవారం సాయంత్రం దమ్మపేటలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సున్నం నాగమణి నివాసంలో నిర్వహించిన ఎస్టీ సెల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ పార్టీ పగ్గాలు చేపట్టాక కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీకి సంబంధించిన అన్ని అనుబంధ సంఘాల కమిటీలను గ్రామస్థాయి నుంచి ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటాలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, చీకటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



పర్ణశాల: మండల కేంద్రం లక్ష్మీనగరంలో పారిశుద్ధ్యం లోపించింది. వీధుల వెంట చెత్తకుప్పలు, మురుగుతో నిండిన కాల్వలతో దుర్వాసన వస్తోంది. దోమలు పెరిగి స్థానికులు జ్వరాల భారిన పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..


మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

ప్రమాదపు మలుపులు..

పర్ణశాల: దుమ్ముగూడెం నుంచి పర్ణశాల వరకు ఉన్న మలుపులు ప్రమాదాలకు పిలుపులుగా మారాయి. ఎదురుగా వచ్చే వాహనం దగ్గరికి వచ్చే వరకు కనిపించని పరిస్థితి. ఆర్అండ్‌బీ అధికారులు మలుపు వద్ద ఎటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి కావడంతో వందల సంఖ్యలో వాహనాలు ఈ రోడ్డుపై తిరుగుతుంటాయి. పర్ణశాలకు వచ్చే పర్యాటకులకు ఈరోడ్డుపై అవగాహన లేక ప్రమాదాలకు గురై గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. అధికారులు మూల మలుపుల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.





పర్ణశాల సమీపంలో మూలమలుపులు

గిరిజనుల సంక్షేమానికి కృషి చేయాలి

ఐటీడీఏ ఏపీఓ భీంరావు



అధికారులతో భీంరావు

భద్రాచలం: గిరిజనుల సంక్షేమానికి ఆయా శాఖల పరిధిలో అధికారులు కృషి చేయాలని భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్ కె.భీంరావు అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నూతన సంవత్సర వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడారు. కొత్త సంవత్సరంలో ప్రతి శాఖ ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేసి తమ శాఖకు పేరును నిలబెట్టాలన్నారు. నిస్వార్థంగా సేవలందించి గిరిజనుల మన్ననలు పొందాలన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఐటీడీఏలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఏపీఓ జనరల్ భీంరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీ అగ్రికల్చరల్ సుజాత, ఐటీడీఏ మేనేజర్ శ్రీహరిరావు, ఏపీఓ పవర్ అనురాధ, డీఎస్ఓ డేవిడ్‌రాజు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది సంతోష్, ఐటీడీఏ గణాంక అధికారి సంతోష్, ఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, సంబంధిత యూనిట్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ఆశా వర్కర్ల సమ్మె

పర్ణశాల: కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించే సమ్మెలో పాల్గొనేందుకు మండలంలోని పర్ణశాల, నర్సాపురం, ములకపాడు వైద్యశాలల పరిధిలోని ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో సిద్ధమైయ్యారు. ఇందుకు సంబంధించిన సమ్మె నోటీసును మంగళవారం ఆయా వైద్యాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి సీహెచ్ మిత్ర మాట్లాడా రు. సమ్మెకు ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఈజీఎస్, సాక్షరభారత్ కోఆర్డీనేటర్లు, పలు పథకాలలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొర్సా చిలకమ్మ, సుజాత, పూనెం చినక్క, అమ్మాజీ, సారమ్మ, అన్నపూర్ణ, భద్రమ్మ, వీరమణి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, పీఆర్‌టీయూ సభ్యులు

భద్రాచలంటౌన్: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం టీఎస్ పీఆర్‌టీయూ క్యాలెండర్–2018ను మండల విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికి ఆనందాన్ని చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు కారంపూడి దశరథబాబు, ప్రధాన కార్యదర్శి వంశీమోహన్, బెక్కంటి శ్రీనివాస్, జి.నాగరాజు, బి.శ్రీనివాస్, వై.వెంకటేష్, కె.వరప్రసాద్, వై.నిర్మల్, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఐటీడీఏ యూనిట్ అధికారులు

భద్రాచలం: గిరిజనుల అభివృద్ధిపై ఐటీడీఏ యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. మంగళవారం ఐటీడీఏ యూనిట్ అధికారులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడానికి యూనిట్ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ నారాయణరెడ్డి, అగ్రికల్చర్ ఏఓ తాతారావు, పీఈటీసీ ప్రిన్సిపాల్ రమణయ్య, స్పోర్ట్స్ ప్రత్యేకాధికారి చలపతిరావు, డీటీడీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఎన్ఎంసీ'బిల్లు రద్దు చేయాలి



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

భద్రాచలంఅర్బన్: దేశవ్యాప్తంగా వైద్యులు నేషనల్ మెడికల్ కమీషన్ (ఎన్ఎంసీ) బిల్లును రద్దు చేయాలని కోరుతూ పట్టణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక బంద్ పాటించినటట్టు పట్టణ శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుదర్శన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి బ్యాంక్ సమీపంలోని సిటీ స్కాన్ సెంటర్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాణాలు, సరైన నిపుణులు లేని ప్రైవేటు వైద్య కళాశాలలకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వవద్దని, ప్రభుత్వ వైద్యకళాశాలలనే ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఆయుష్‌ని ఎంబీబీఎస్‌తో సమానంగా చట్టబద్ధత కల్పించాలని, ఎన్ఎంసీ బిల్లు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ ఎస్ఎల్. కాంతారావు, వైద్యులు రాజేంద్ర ప్రసాద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కల్వర్టు నిర్మించాలి



భద్రాచలంఅర్బన్: పట్టణ సుందరయ్య నగర్ కాలనీలోని వీధిలో ప్రధాన కాలువ ప్రమాదంగా ఉంది. దానిపై కల్వర్టు లేకపోవడంతో అవతలి వైపుకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం. పాఠశాలకు వెళ్లే పిల్లలు, మహిళలు, వృద్ధుల పరిస్థితి దారుణంగా మారింది. చుట్టూ తిరిగి వెళ్లలేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో అటుగా వెళ్లాలంటే భయపడుతున్నారు. అధికారులు స్పందించి కాలువపై కల్వర్టు నిర్మించాలని కోరుతున్నాం.

– జి. శ్రీనివాస్, సుందరయ్య నగర్



వెండితెర



ఎంసీఏ
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
హలో
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
2 కంట్రీస్
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

అధ్యాపకుడికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘం నేతలు

భద్రాచలంటౌన్: సిరి చైతన్య కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న శ్రీనివాస్‌కు తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10ఆర్థిక సాయం అందించినట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోడేపూడి నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం శ్రీనివాస్ తండ్రి ఇటీవల మరణించడంతో ఆయనను పరామర్శించేందుకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌గౌడ్, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల గౌరవ చైర్మన్, అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, బాలయోగి, రాష్ట్ర ప్రధాన, కార్యదర్శులు మాధవరెడ్డి, రాజేందర్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పర్సా రమేష్ భద్రాచలం వచ్చారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌కు సానుభూతిని తెలిపి ఆర్థిక సాయం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

యశ్వంత్‌కు సన్మానం



యశ్వంత్‌ను సత్కరిస్తున్న సభ్యులు

చర్ల: స్థానిక రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో చదువుతున్న 3వ తరగతి విద్యార్థి కొర్సా యశ్వంత్ చరణ్‌ను మంగళవారం ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సన్మానించారు. ఇటీవల హైదరాబాద్ కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో 8 దేశాల స్థాయిలో నిర్వహించి కరాటే బూడోఖాన్ అండర్ 8 విభాగంగా చర్లకు చెందిన యశ్వంత్ పాల్గొని బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి యశ్వంత్‌ను సన్మానించి మరిన్ని విజయాలను సాధించి ఏజెన్సీ ప్రాంతానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. కార్యాక్రమంలో యశ్వంత్ తల్లి దండ్రులు, ఏటీఏ ఉపాధ్యాయులు కొర్సా చిట్టిబాబు, కొర్సా రామలక్ష్మి, ఉపాధ్యాయులు దేశ వెంకట్రావు, బెండబోయిన సత్య నారాయణ, సోయం శేషు పాల్గొన్నారు.

రసవత్తరం..



నామినేషన్ వేస్తున్న టీఆర్ఎస్ అభ్యర్థి



నామినేషన్ వేస్తున్న టీడీపీ అభ్యర్థి

- ముగిసిన నామినేషన్ల పర్వం
- మొత్తం 11 దాఖలు

భద్రాచలంటౌన్: భద్రాచలం 7వ సెగ్మెంట్ ఎంపీటీసీ స్థానానికి ఈనెల 11న జరగనున్న ఎన్నిక రసవత్తరంగా మారింది. మంగళవారం ఉప ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ చివరి రోజు కావడంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ అభ్యర్థులను రంగంలోకి దించారు. నిన్న, మొన్నటి వరకు పొత్తులు, వ్యూహరచనలతో నిమగ్నమైన నేతలు గడువు ముగియడంతో తమ తమ అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు. డిసెంబర్ 27న ప్రక్రియ ప్రారంభం కాగా మొత్తం 11 నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీఓ కార్యాలయం వెల్లడించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వీకరణలో చివరి రోజు మంగళవారం టీఆర్ఎస్, బీజేపీ, టీడీపీ అభ్యర్థులు నామినేషన్ల వేశారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎన్నికల అధికారులకు వాటిని అందజేశారు. దీనిని సవాలుగా తీసుకున్న టీఆర్ఎస్ ముగ్గురు అభ్యర్థుల ద్వారా 5 నామినేషన్లు వేయించింది. పరిశీలన సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉండేందుకు గాను ముగ్గురు అభ్యర్థుల చేత నామినేషన్ వేయించినట్లు సమాచారం.

ఒకే గూటికి కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ

ప్రత్యర్థి పార్టీలను దెబ్బతీయాలనే ఆలోచనతో కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ పార్టీల నేతలు పొత్తులకు శ్రీకారం చుట్టారు. టీడీపీ అభ్యర్థిత్వాని సీపీఐ, కాంగ్రెస్ బలపరచడంతో టీడీపీ అభ్యర్థి నామినేషన్ వేశారు. ఆ సమయంలో వారి వెంట కాంగ్రెస్, సీపీఐ నేతలు సైతం ఉన్నారు.

టీఆర్ఎస్ నుంచి 5 నామినేషన్లు..

ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార టీఆర్ఎస్ నేతలు ముగ్గురు అభ్యర్థుల చేత 5 నామినేషన్లు వేయించింది. నామినేషన్ పరిశీలన, నామినేషన్ తిరస్కరణ సమయాల్లో ప్రత్యర్థి పార్టీకి ధీటైన అభ్యర్థిని బరిలో ఉంచి మిగతా వారిని పోటి నుంచి తప్పించేలా ఆ పార్టీ నాయకులు వ్యూహరచన చేస్తున్నారు. కాగా ఇప్పటి వరకు టీఆర్ఎస్‌కు ఎంపీటీసీ స్థానంలో చోటు లేకపోవడంతో ఈ ఉపఎన్నికల్లోనైనా గెలిచి తన బలాన్ని నిరూపించుకోవాలని టీఆర్ఎస్ భావిస్తోంది.

బీజేపీలో ఒకరు.. సీపీఎంలో ఇద్దరు..

ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీజేపీ నుంచి ఒకరు, సీపీఎం నుంచి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగా 13, 14 వార్డుల్లో ఓటు బ్యాంకు ఉన్న సీపీఎం ఇద్దరు అభ్యర్థులతో 3 నామినేషన్లు దాఖలు చేయించింది. ఇప్పటికే ఎంపీటీసీలలో సీపీఎంకు చెందిన ఇరువురు ఉండటంతో ఈఎన్నిక అన్ని పార్టీల మధ్య ప్రతిష్టాత్మకంగా మారింది.

నేడు పర్ణశాల రామయ్య కల్యాణం

పర్ణశాల: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి అనుబంధ పుణ్యక్షేత్రమైన పర్ణశాల ఆలయంలో బుధవారం స్వామివారికి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఇన్‌చార్జ్ సాయిబాబు మంగళవారం విలేకరులకు తెలిపారు. ప్రతి నెల ఆలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామివారి కల్యాణ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈవేడుకను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

నేటి నుంచి వాలీబాల్ టోర్నీ

పర్ణశాల: మండలంలోని అచ్యుతపురం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోయం నవీన్ కుమార్ మెమోరియల్ మండల స్థాయి వాలీబాల్ టోర్నీని ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు టోర్నీ నిర్వాహక కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.7వేలు, రూ.5వేలు ప్రోత్సాహకంగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీలో పాల్గొన దలచిన క్రీడాకారులు ఎంట్రీ ఫీజు రూ.200లు చెల్లించాలని తెలిపారు. అదేవిధంగా మహిళలకు గ్రామ స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బీజేపీ నుంచి భూ లక్ష్మి నామినేషన్



నామినేషన్ వేస్తున్న సున్నం భూ లక్ష్మి

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని భారతీయ జనతా పార్టీ 7వ సెగ్మెంట్‌కు ఎంపీటీసీ అభ్యర్థిగా సున్నం భూ లక్ష్మి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ భద్రాచలం అభివృద్ధి బీజేపీతోనే అసాధ్యమన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కుంజా సత్యవతి, ముస్కు శ్రీనివాస రెడ్డి, జిల్లా ప్రధార కార్య దర్శి యర్రం రాజు బెహరా, భూక్య సీతారాం నాయక్, జిల్లా కార్యదర్శులు నిడదవోలు నాగబాబు, కణితి లక్ష్మి, కుంజా ధర్మ, తారా ప్రసాద్, దోమల రమేష్, వెంకన్న, సతీష్, ప్రసాద్, అశోక్, కోటేశ్వరీ పాల్గొన్నారు.

మండల స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం

పర్ణశాల: మండలంలోని సిగారం గ్రామంలో మండల స్థాయి కల్లూరి రామచంద్రయ్య క్రికెట్ టోర్నీని మంగళవారం వీఆఓల సంఘం డివిజన్ అధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. 12 రోజుల పాటు సాగే పోటీల్లో విజేతలకు ప్రోత్సహకంగా నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. ప్రథమ రూ.9 వేలు, రెండవ బహుమతి రూ. 4,500 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కల్లూరి బోర్రయ్య, కల్లూరి భద్రయ్య, నూపా సీతయ్య, కల్లూరి గంగరాజు పాల్గొన్నారు.

శస్త్ర చికిత్స విజయం సంతృప్తి నిచ్చింది

డాక్టర్ స్పందన

భద్రాచలంటౌన్: ఛత్తీస్‌గడ్ రాష్ట్రం జీడిపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ దంపతులు పండా రామయ్య భార్య పండా కామే డిసెంబర్ 13న భద్రాచలంలోని జీవన్ ఆస్పత్రిలో ఒకే కాన్పులో నలుగురు శిశువులకు



పిల్లలతో వైద్యురాలు, దంపతులు

జన్మనిచ్చింది. బరువు తక్కువగా ఉండటంతో ఆరుదైన శాస్త్ర చికిత్స చేసిన వైద్యురాలు చల్లగుళ్ల స్పందన వారిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. కాగా వారు బరువు పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా తిరిగి రావడంతో మంగళవారం వైద్యురాలు విషయం స్థానిక విలేకరులకు తెలియజేశారు. నిరుపేదలైన ఆదివాసీల వద్ద లక్షలు ఖరీదు చేసే వైద్యాన్ని ఉచితంగా అందించినందుకు ఖమ్మం వైద్యుడు మోపర్తి సురేష్‌బాబు అమె కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలు ఆరోగ్యంతో వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో వైద్యుడు జీఎస్ఆర్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరికలు

చర్ల: మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో మంగళవారం టీడీపీ, సీపీఎం పార్టీలకు చెందిన 70 కుటుంబాల వారు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ మండలాధ్యక్షుడు పరుచూరి రవికుమార్, నాయకులు లంకా వెంకట్ ఆధ్వర్యంలో వీరంతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తెల్లం వెంకట్రావు చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జడ్పీటీసీ సభ్యురాలు తోటమళ్ల హరిత, ఎంపీపీ గీదా కోదండరామయ్య, పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న వెంకట్రావు

వింత పక్షి ప్రత్యక్షం

పర్ణశాల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని దబ్బానూతల గ్రామంలో మంగళవారం వింత పక్షి ప్రత్యక్షమైంది. దీంతో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోనీ ప్రజలు ఈ చిత్రంమైన పక్షిని చూసేందుకు తరలివచ్చారు.

జాతీయ ఆర్చరీ పోటీల్లో ప్రతిభ



జాతీయస్థాయిలో ఆడిన పెదమిడిసిలేరు విద్యార్థినులు

చర్ల: పెదమిడిసిలేరు ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన ఆదివాసీ విద్యార్థినులు జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్‌లో జరిగిన ఆర్చరీ (విలువిద్య) పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. 8వ తరగతి విద్యార్థిని మడివి చాందిని, 7వ తరగతి విద్యార్థిని కొవ్వాసి సుకన్యలు డిసెంబర్ 27 నుంచి 31 వరకు మహారాష్ట్రలోని బోపాల్‌లో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. వీరి ని మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఘ్నేశ్వర రావు, ఉపాధ్యాయులు అభినందించారు.



రైల్వేపట్టాలపై చెత్తచెదారం

మణుగూరురూరల్: మణుగూరు రైల్వేస్టేషన్‌లోని పట్టాలపై చెత్త పేరుకుపోయింది. ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్లాట్‌ఫాంపై కూడా అదే పరిస్థితి. స్టేషన్‌లో రైలు ప్రయాణికులు దుర్వాస భరించలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ కేవలం ప్రకటనలకే పరిమితమా.. సంబంధిత అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

పల్లెల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక: మారుమూల గ్రామాల అభివృద్ధే లక్ష్యం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం గోవిందాపురం, గడ్డంపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు, మినీ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, మహిళా జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేసిందన్నారు. అదేవిధంగా నిరుపేద యువతుల వివాహానికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పెళ్లి ఖర్చులు ప్రభుత్వం నేరుగా చెల్లిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం చారిత్రాత్మకం అన్నారు. అనంతరం పినపాక ఎంపీడీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, తహసీల్దార్ యూనస్ షరీఫ్, ఎంపీడీఓ గడ్డం రమేష్, వ్యవసాయ శాఖ ఏడీఈ సుధాకర్‌రావు, మండల రైతు సమితి కన్వీనర్ దొడ్డా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, పోట్లపల్లి, ఏడూళ్లబయ్యారం సర్పంచ్‌లు తోలెం కల్యాణ, వి.చందర్‌రావు, ఆత్మ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఉప సర్పంచ్‌లు టీఆర్‌ఎస్ నాయకులు తదితరలు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐటీసీ ఉన్నతాధికారులు

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీలో గుర్తింపు కార్మిక సంఘం ఐఎన్‌టీయూసీ న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఐటీసీ సీఈఓ సంజయ్‌సింగ్ ఆవిష్కరించారు. మంగళవారం ఐటీసీ పీఎస్‌పీడీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్‌హెడ్ మకరంద్, మానవ వనరుల విభాగం జనరల్ మేనేజర్లు ప్రభోద్‌కుమార్ పాత్ర, ప్రకాశ్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పీబీ నిరంజన్, ఐఎన్‌టీయూసీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గొనె దారుగా, మారం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆళ్లపల్లి: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో.. 2018 క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక అనంతోగు గ్రామంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోగ్గెల లక్ష్మి, టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ జోగ రాంబాబు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ మోతీలాల్, సీహెచ్.శ్రీనివాసులు, కె.ఎర్రయ్య, కె.లాలయ్య, ప్రేమ్‌సింగ్, రాజు, సునంద, వసంత, పూర్ణ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ జీవీ.రమణ, పీఆర్‌టీయూ నాయకులు

అశ్వాపురం: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ జీవీ.రమణ చేతుల మీదుగా టీఎస్ పీఆర్‌టీయూ క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో ఉపాధ్యాయుల సమస్యలపై సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేపడుతామన్నారు.

కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి డీ.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బీ.శ్యాంనాయక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీ.శేఖర్, కే.శ్రీకాంత్, పాఠశాల హెచ్‌ఎం ఎస్.శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి వితరణ

మణుగూరుటౌన్: కరకగూడెం మండలంలోని భట్టుపల్లి గ్రామంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఉప్పల రామారావు ఇల్లు పూర్తిగా దగ్ధమయింది. బాధిత కుటుంబానికి మంగళవారం మణుగూరు వాసవీ క్లబ్ వారి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, వంట సామగ్రి, బట్టలు భట్టుపల్లి గ్రామంలో రామారావుకు వాసవీ క్లబ్ సభ్యులు వితరణగా అందజేశారు. వాసవీ క్లబ్ అధ్యక్షులు బండారు నర్సింహారావు, సెక్రెటరీ చిత్తలూరి రమేష్, కోశాధికారి సుగ్గల రామారావు, కొదుమూరి రామారవు, ఎం సురేష్, మిట్టపల్లి శంకర్, గడ్డం రమేష్ పాల్గొన్నారు.

పవర్ ప్లాంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష సంఘాల నాయకులు

మణుగూరుటౌన్: భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, 12 గంటల పని విధానాన్ని రద్దు చేసి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని అఖిల పక్ష సంఘాల ఆధ్వర్యంలో భద్రాద్రి పవర్ ప్లాంట్ సీఈఓ బాలరాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష సంఘాల నాయకులు బి.అయోధ్య, కె.భవానీ శంకర్, ఆర్.మధుసూధన్‌రెడ్డి, రామారావు, చిడెం నాగేశ్వర్‌రావు, నైనారపు నాగేశ్వర్‌రావు, పి.ఉప్పల్‌రెడ్డి, ఎంపీపీ చిడెం అంజెమ్మలు సీఈఓతో మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మరణించినప్పుడు వారి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కార్మికులందరికీ గేట్ పాస్‌లు, పీఎఫ్ కటింగ్, పని ప్రదేశాలలో రక్షణ చర్యలు పాటించాలని కోరారు. స్పందించిన సీఈఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎస్ పుల్లారెడ్డి, కె మధుసూధన్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మేట్లను తొలగించడం దారుణం..



అశ్వాపురం: ఉపాధిహామీ మేట్లను తొలగించడం దారుణం. సర్క్యులర్ నంబర్ 1786ను రద్దు చేయాలి. గ్రూపులో చేర్పులు, మార్పులు చేసినా ఫర్వాలేదు కానీ, పాత మేట్లకు మేట్లుగా అవకాశం కల్పించాలి. మేట్లకు కనీస వేతనం ఇచ్చి న్యాయం చేయాలి.

–పగడాల రామిరెడ్డి, మొండికుంట

పాత మేట్లను కొనసాగించాలి...



ఉపాధి పనులపై ఆధారపడ్డ మేట్లను కొనసాగించాలి. మేట్లను తొలగించడం సరైంది కాదు. అసలు మేట్లను ఎందుకు తొలగిస్తున్నారో అర్థ కావడం లేదు. ప్రభుత్వం మేట్లను తొలగించే ప్రక్రియ విరమించుకోని పాత మేట్లకు న్యాయం చేయాలి. ఇన్ని ఇందులో పని చేసి ఇప్పుడు మరో ఎలా చేయగలుగుతాం.

–పాలపాటి స్వర్ణలత, మల్లెలమడుగు

12
మన పినపాక
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | జనవరి | 3 | 2018



వెండితెర



MCA మిడిల్‌క్లాస్ అబ్బాయి: సీతారామ చిత్ర మందిర్, (బండారుగూడెం)
2 కంట్రీస్ : సత్య భాస్కర పిక్చర్ ప్యాలెస్, హలో: శివం(సారపాక) బుర్గంపాడు,

రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు గురుకుల విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులు

మణుగూరురూరల్: మణుగూరు ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ గురుకుల పాఠశాల విద్యార్థులు జనవరి 6నుంచి 8వ తేదీ వరకు గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీమాజీ తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణంలో విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన వారిలో కళాశాల విద్యార్థులు నరేందర్, మహేష్, ప్రవీణ్‌లు జూనియర్ విభాగంలో ఎంపికైనట్లు చెప్పారు.

డ్యాన్స్ కార్యాలయం ప్రారంభం

మణుగూరురూరల్: మణుగూరు మండలంలోని డ్యాన్స్ మాస్టర్స్ డాన్సర్స్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ డ్యాన్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించినట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్ తెలిపారు. స్థానిక రామ్ స్టూడియో పైభాగంలో ఏర్పాటు చేసి అసోసియేషన్ కార్యాలయాన్ని సీనియర్ డ్యాన్స్ మాస్టర్ శ్రీరాములు ప్రారంభించినట్లు మంగళవారం మండల కేంద్రంలో విలేకరులకు చెప్పారు.

టీఆర్ఎస్ పార్టీలో చేరికలు



గోపాలకృష్ణారెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం: ఆనందాపురం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు, సీపీఐ ముఖ్య నాయకుడు కొడాలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు.. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం టీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే పార్టీలో చేరినవారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఎంసీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, జెడ్పీటీసీ తోకల లత తదితరులు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన సదస్సు

గుండాల: గుండాలలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం మలేరియా అదనపు వైద్యాధికారి కె.వెంకటేశ్వర్లు ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి జ్వర పీడితులకు రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. దోమతెరలను వాడే విధానాలను మండల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ల్యాబ్‌ను సందర్శించారు.

ఘనంగా అయ్యప్పకు పడిపూజ



పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

మణుగూరురూరల్: మణుగూరు మండలం శివలింగాపురంలోని కేతమల్ల రమణయ్య స్వామి ఇంట్లో సోమవారం రాత్రి శివాలయ పీఠం యాకయ్య గురుస్వామి సారథ్యంలో ఘనంగా పడిపూజ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పుసులూరి శ్రీనివాస్‌గురుస్వామి, కామాద్రి ప్రశాంత్, కామిశెట్టి శ్రీనివాస్, తనుగుల శ్రీనివాస్, చిర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు 'టోపీ'



మాట్లాడుతున్న తారా ప్రసాద్

అశ్వాపురం:

నిరుద్యోగ యువతను టీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలతో మోసం చేస్తోందని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తారా ప్రసాద్, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ముస్కు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. మొండికుంటలో మంగళవారం జరిగిన భారతీయ జనతా యువమోర్చా మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కౌసల్య యోజన పథకంలో నిరుద్యోగులు శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. నిధులు, నియామకాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వానికి యువత గుణపాఠం చెప్పాలన్నారు. నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో నిరసన దీక్ష, నియోజకవర్గ స్థాయిలో నిరుద్యోగ పరిక్రమణ ర్యాలీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సీతారామ ప్రాజెక్ట్‌లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి తాటిపాముల అయిలయ్య, మండల అధ్యక్షుడు కొండా తేజకుమార్, తోకల విశేష్, బొద్దుపల్లి శివాజీ, సంగు కిరణ్, కడమంచి రాజేష్, నాగేష్, నర్సింహారావు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మణుగూరురూరల్: మణుగూరు భద్రాద్రి పవర్‌ప్లాంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీఈ బాలరాజుకు మణుగూరు మండల అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్.మధుసూదన్ రెడ్డి, అయోధ్య, నైనారపు నాగేశ్వరరావు, ఉప్పలరెడ్డి, ఎంపీపీ చిడెం అంజమ్మ, చిడెం నాగేశ్వరరావు, రామారావు, కోలేటి భవానీశంకర్‌లు మాట్లాడుతూ.. రేయింబవళ్లు కార్మికులతో పనిచేయించడం వల్లనే.. సరైన విశ్రాంతి లేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కనీస వేతనాలు చెల్లించకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పని చేయించుకుంటున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. కార్మికులకు సరైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికుల పని సమయం 8గంటలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఇప్పటికైనా అధికారులు కార్మికుల పనివేళలు మార్చకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ పుల్లారెడ్డి, కె.మధుసూదనరావు, చెట్టుపల్లి నాగేశ్వరరావు, మధుసూదన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీ నాయకులు

పినపాక: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని, ఏజెన్సీలో 100 శాతం గిరిజనులకే రిజర్వేషన్లు కేటాయించాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ యూనస్ షరీఫ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు తోలెం అర్జున్, మద్దెల సమ్మయ్య, గుమ్మడి గాంధీ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురంలో తహసీల్దార్‌కు వినతి.....

అశ్వాపురం: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆదివాసీ నాయకులు తహసీల్దార్ కే.విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏజెన్సీలో 144 సెక్షన్ వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే దానిని ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తంగెళ్ల భద్రయ్య, బండ్ల మునీశ్వరరావు, బట్టా సత్యనారాయణ, తాటి భద్రయ్య, తాటి శ్రీను, బోడిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

9 నుంచి క్రికెట్ టోర్నమెంట్



అశ్వాపురం: మండల కేంద్రంలో తెలుగు యువత మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 5వ ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు దొడ్డా రమేష్, నాగబండి అనిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో జెడ్పీ స్కూల్ పక్కన క్రీడామైదానంలో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. హార్డ్ టెన్నిస్ బాల్‌తో పోటీలు ఉంటాయని, ఆసక్తి గల క్రీడాకారులు 8వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు పాల్గొనవచ్చన్నారు. వివరాలకు 9100626186, 8501899313 నంబర్లలో సంప్రదించాలన్నారు.

17న సమ్మెను జయప్రదం చేయండి

అశ్వాపురం: దేశ వ్యాప్తంగా వివిధ స్కీంలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లు ఈ నెల 17న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక పీహెచ్‌సీలో మండలంలోని ఆశ కార్యకర్తలు మంగళవారం వైద్యాధికారి డాక్టర్ చైతన్యకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. స్కీంవర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు, ఈఎస్ఐ తదితర సౌకర్యాలతో పాటు 45వ ఇండియన్ లేబర్ సిఫారసులు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమ్మెను స్కీం వర్కర్లు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ నెల 6,7,8 తేదీలలో నిరసన కార్యక్రమాలు

అశ్వాపురం: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా తెలంగాణ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7, 8 తేదీలలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు టీఎం జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 6న జిల్లా కలెక్టరేట్ ఎదుట ఒక్క రోజు నిరసన దీక్ష, 7న రెవెన్యూ డివిజన్లలో నిరసన దీక్ష, 8న నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన దీక్ష.. వినతిపత్రం అందించుట కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. టీఎం జేఏసీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

మణుగూరురూరల్: మణుగూరు మండలంలోని బాలవెలుగు విద్యార్థులకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని మంగళవారం విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి పినపాక నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ పున్నా ఫణిభరత్‌కుమార్, పవన్‌నాయక్, సీహెచ్ మురళీమోహన్, పాఠశాల ఉపాధ్యాయులు చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందులో కాటన్ టెక్నాలజీ మిషన్ కల.. కల్ల..!



ఇల్లెందు మార్కెట్ యార్డ్ కార్యాలయం



కాటన్ టెక్నాలజీ మిషన్ (ఫైల్)



నిరుపయోగంగా మారిన మార్కెట్ యార్డ్ షెడ్డు

ఇల్లెందు:

ఇల్లెందులో 'కాటన్ టెక్నాలజీ మిషన్' ఏర్పాటు కల.. 'కల్ల'గా మారింది. ఈ మిషన్ ఏర్పాటు ప్రతిపాదనలు 2010 మార్చిలో రూపుదిద్దుకున్నాయి. దీనికి సుమారు రూ.1.94 కోట్లు ఖర్చవుతుందని అప్పట్లో అంచనా వేశారు. ఇన్నేళ్లవుతున్నా ఈ మిషన్ ఏర్పాటు జాడలు కనిపించడం లేదు.

ఈ మిషన్ ఏర్పాటైతే...

ఇల్లెందు మార్కెట్‌లో ఈ మిషన్ ఏర్పాటైతే.. పత్తి గ్రేడింగ్, ల్యాబ్ సౌకర్యం ఉంటుంది. గోదాములు, రోడ్లు, ప్లాట్‌ఫామ్‌లు నిర్మిస్తారు. పార్కింగ్ ప్రదేశం ఉంటుంది. వే బ్రిడ్జి, అగ్నిమాపక పరికరాల్లు, మంచి నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, జనరేటర్, ట్రాన్స్ ఫారం, మంచినీటి ట్యాంక్.. అన్నీ సిద్ధమవుతాయి. ఇప్పుడు ఇవన్నీ లేకపోవడంతో రైతులకు ఇబ్బందిగా ఉంది.

ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని ఎనిమిది మండలాల్లో 31,403 హెక్టార్లలో (78,507 ఎకరాల్లో) పత్తి సాగులో ఉంది. ఇల్లెందు మండలంలో 2,400 హెక్లార్లలో, బయ్యారం మండలంలో 1,050 హెక్టార్లలో, టేకులపల్లి మండలంలో 9,000 హెక్టార్లలో, గుండాల మండలంలో 2,300 హెక్టార్లలో, కామేపల్లి మండలంలో 8,025 హెక్టార్లలో, గార్ల మండలంలో 2,268 హెక్టార్లలో, కారేపల్లి మండలంలో 6,501 హెక్టార్లలో పత్తి సాగవుతోంది.

కాటన్ టెక్నాలజీ మిషన్ ఏర్పాటుపై శారధ, మార్కెట్ కార్యదర్శి శారదను 'సాక్షి' వివరణ కోరింది. ''కాటన్ టెక్నాలజీ మిషన్ కోసం మరోసారి ప్రతిపాదనలు పంపిస్తున్నాం. ఈ మంజూరైతే పత్తి రైతులకు మేలు జరుగుతుంది'' అన్నారు.

కాటన్ టెక్నాలజీ మిషన్ ఏర్పాటు కల.. ఈ ఏడేళ్లలో కలగానే మిగిలింది, 'కల్ల'గా మారింది.

న్యూస్‌బాక్స్

మెగా వైద్య శిబిరం



వైద్య శిబిరం దృశ్యం

ఇల్లెందురూరల్: మండలంలోని పొలారం గ్రామంలో మంగళవారం ఐటీడీఏ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటైంది. దీనిని సర్పంచ్ వాంకుడోత్ సరోజ ప్రారంభించారు. 286 మందికి వైద్య నిపుణులు సేవలందించారు. మందులు ఉచితంగా ఇచ్చారు. పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ డి.కోటేశ్వరరావు, నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ రఘోత్తమ్‌రెడ్డి, రొంపేడు పీహెచ్‌సీ డాక్టర్ సంధ్య, డాక్టర్ రాములు నాయక్, వైద్య సిబ్బంది భద్రు, రాధాకృష్ణ, భద్రు, పి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సింగరేణి అధికారుల శుభాకాంక్షలు



క్యాలెండర్, డైరీ అందిస్తున్న అధికారులు

టేకులపల్లి: కోయగూడెం ఓసీ అధికారులు, మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఆయన ఇంటిలో కలిశారు. నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. కేటీసీ పీఓ కాకురు వేణుగోపాల్, అండర్ మేనేజర్ పొట్టయ్య, ఎస్టేట్ ఆఫీసర్ నాయక్, అధికారి భూక్య నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

'లంబాడీల రిజర్వేషన్ రద్దుకు ఉద్యమం'

ఇల్లెందు: లంబాడీల ఎస్టీ రిజర్వేషన్‌కు రాజ్యాంగ, చట్టబద్ధత లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్(ఏఎస్‌పీ) జిల్లా అధ్యక్షుడు ఈసాల సురేష్, ఏటీపీ జిల్లా కార్యదర్శి పూనెం సారయ్య అన్నారు. వారికి ఎస్టీ రిజర్వేషన్ రద్దుకు ఉద్యమిస్తామన్నారు. ఇల్లెందులో పోస్టు కార్డు ఉద్యమాన్ని మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ... లంబాడీలు ఆయా రాష్ట్రాల్లో ఎస్సీలు, బీసీలు, ఓసీలుగా ఉన్నారని చెప్పారు. ఆదివాసీలు మాత్రం దేశవ్యాప్తంగా ఒకే కులంగా ఉన్నారని అన్నారు. లంబాడీలను ఎస్టీ నుంచి తొలగించేంత వరకు ఆదివాసీలు ఉద్యమించాలని కోరారు. లంబాడీలకు ఎస్టీ గుర్తింపు హోదాను రద్దు చేయాలని కోరుతూ తాము 2011లోనే హైకోర్టులో కేసు దాఖలు చేసినట్టు చెప్పారు. దీనిని పరిష్కరించడంలో జాప్యం కారణంగా ఆదివాసీల్లో ఆందోళన ఉధృతమవుతోందని అన్నారు. జాప్యం చేయకుండా తీర్పు ఇవ్వాలని హైకోర్టును కోరుతూ పోస్టు కార్డు ఉద్యమం చేపట్టినట్టు చెప్పారు. ఏఎస్‌పీ మండల అధ్యక్షుడు చింతా ఉపేందర్, నాయకులు తాటి మధు, రామకృష్ణ, నారాయణ, రామచంద్రు, జానీ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోరాటం ఆగదు

టేకులపల్లి: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించేంత వరకు పోరాటం ఆగదని ఏటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ కార్యదర్శి మోకాళ్ళ శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఆదివాసీ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం మండలంలోని లచ్చగూడెం గ్రామంలో పాయం ఆనందరావు అధ్యక్షతన జరిగింది. మోకాళ్ళ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. 41 ఏళ్ల నుంచి లంబాడీలు అక్రమంగా రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నారని విమర్శించారు. ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు, ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం సుధాకర్, ఏఎస్‌యూ ఉభయ రాష్ట్రాల అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్, నాయకులు కల్తి సత్యనారాయణ, దొడ్డ కోటేశ్వర్‌రావు, ముక్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

టేకులపల్లి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) క్యాలెండర్‌ను స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జిల్లా ఉపాధ్యక్షుడు బి.హనుమంతు, ఆడిట్ కమిటీ కన్వీనర్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్, నాయకులు రామ్మూర్తి, రాములు, మౌలానా, రమణ, దామోదర్ రావు, వెంకటేశ్వర్లు, రామరాజు, రాంకిషన్, భాస్కర్‌రావు, లక్ష్మా, సుమలత, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కనకరాజు, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



తెలుగు

హలో: శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (9059602828), 11.00, 2.00, 6.00, 9.00.

ఎంసీఏ: కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

2 కంట్రీస్: లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.

కోల్.. కిల్లింగ్..!

టేకులపల్లి:

''బొగ్గు.. మా ఆరోగ్యాన్ని హరిస్తోంది, మా ప్రాణాలు తీస్తోంది. కోల్.. కిల్లింగ్(చంపడం) ఆపండి'' అని వేడుకుంటున్నారు అక్కడి ప్రజలు. అక్కడ ఏం జరుగుతున్నదంటే...

టేకులపల్లి మండలంలో తడికలపూడి రైల్వే స్టేషన్ ఉంది. ఇక్కడి నుంచి వ్యాగన్ల ద్వారా బొగ్గు రవాణా అవుతోంది. ఇందుకోసం ఇక్కడ కోల్ డంపింగ్ యార్డును సింగరేణి ఏర్పాటు చేసింది. నెల మొత్తంలో ఐదారు వ్యాగన్ల బొగ్గు రవాణా అవుతోంది. ఈ యార్డులోని బొగ్గు నుంచి వస్తున్న దుమ్ము, ధూళి కారణంగా చుట్టుపక్కలనున్న ఈర్యతండా, తావుర్యా తండా ప్రజలకు ఇబ్బందిగా మారింది. ఈ దుమ్ము, ధూళి అంతా తమ ఇళ్లలోకి.. తమ శరీరాల్లోకి వెళుతున్నదని, ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, ఆస్పత్రుల చుట్టూ తిరగలేకపోతున్నామని, జేబులకు చిల్లులు పడుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం నుంచి కూడా బొగ్గును తడికలపూడి రైల్వే స్టేషన్ నుంచే రవాణా చేసేందుకు సింగరేణి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారని, అప్పుడు నెలకు దాదాపుగా 20–30 వ్యాగన్ల బొగ్గు యార్డుకు చేరుతుందని వార్తలు రావడంతో ఇక్కడి ప్రజలు వణుకుతున్నారు. ''ఇప్పుడు నెలలో ఐదారు వ్యాగన్ల బొగ్గు వస్తేనే తట్టుకోలేకపోతున్నారు. ఇది దాదాపుగా పదిందలకు చేరితే.. మేము ఏమైపోవాలి? మమ్మల్ని బతకనివ్వరా..? మీ బొగ్గు దుమ్మూ ధూళితో మమ్మల్నందరినీ చంపేస్తారా..?'' అని, తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.



సింగరేణి, రైల్వే అధికారులకు వినతిపత్రమిస్తున్న లక్కినేని సురేందర్ తదితరులు

ఇలా చేయండి... లేదా పంపించేయండి

ఈ రైల్వే స్టేషన్‌ను రైల్వే ఎస్ఓ మణికుమార్, సీహెచ్‌పీ డీఈ రవి కుమార్, కోల్ బ్రాంచ్ ఇన్‌చార్జ్ నజీర్ తదితరులు సోమవారం సందర్శించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న టేకులపల్లి జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్, నాయకులు కిషన్, దేవ్‌సింగ్, ఆ రెండు తండాలకు చెందిన సురేష్, వీరన్న, బాలాజీ, ఈరు, రవి, శివ, భద్రి, హరి, రమేష్, కృష్ణ, మంగీలాల్, రాంబాబు తదితరులు అక్కడకు వెళ్లారు. డంపింగ్ యార్డు కారణంగా తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించారు.

''సార్లూ..! మీరు స్పందించాలి. దుమ్ము, ధూళిని అడ్డుకునేందుకుగాను మా రెండు తండాల సమీపంలో 20 అడుగుల ఎత్తున రేకుల గోడలు పెట్టించండి. ఇలా చేస్తే చేయండి... లేకపోతే, మమ్మల్ని ఇక్కడి నుంచి వేరేచోటకు పంపించేయండి. అప్పటివరకు మాకు వైద్య ఖర్చులు చెల్లించండి. మా తండాల్లో తరచూ వైద్య శిబిరాలు నిర్వహించండి. దుమ్మూధూళి రాకుండా యార్డులోని బొగ్గుపై ఎప్పటికప్పుడు నీళ్లు చల్లించండి'' అని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చారు. తక్షణమే స్పందించాలని, తమను ప్రశాంతంగా బతకనివ్వాలని, ప్రాణాలు తీయవద్దని, 'కోల్.. కిల్లింగ్' (బొగ్గుతో చంపడం) ఆపాలని వేడుకున్నారు.

21 ఇన్‌క్లైన్ ఎత్తివేతకు యాజమాన్యం కుట్ర

ఇల్లెందుఅర్బన్: సింగరేణి పుట్టినిల్లయిన బొగ్గుట పరిరక్షణకు జాతీయ కార్మిక సంఘాల నేతలంతా సమష్టిగా కృషి చేయాలని సింగరేణి డ్రైవర్స్, ఈఐపీ ఆపరేటర్స్ యూనియన్ కేంద్ర కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా కోరారు. 21 ఇన్‌క్లైన్ వద్ద మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ... 21 ఇన్‌క్లైన్, సింగరేణి ఏరియా వైద్యశాల ఎత్తివేతకు యాజమాన్యం యత్నిస్తున్నదని ఆరోపించారు. దీనిని అడ్డుకునేందుకు కార్మికులు సన్నద్ధంగా ఉండాలన్నారు.

మోటార్ కార్మికులకు వేతన ఒప్పందం చేయాలి

ఇల్లెందుఅర్బన్: మండలంలోని ముకుందాపురం గ్రామంలోని లారీ డ్రైవర్స్, క్లీనర్స్‌కు వెంటనే వేతన ఒప్పందం చేయాలని మోటార్ వర్కర్స్ యూనియన్ ఇల్లెందు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు పాయం వెంకన్న, యాకుబ్‌షావలి డిమాండ్ చేశారు. మంగళవారం ఇఫ్టూ కార్యాలయంలో డ్రైవర్స్, క్లీనర్స్, ముఠా కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ.. వేతన ఒప్పందం గడువు కాలం ముగిసినప్పటికీ లారీ యజమానులు స్పందించడం లేదని విమర్శించారు. ఈ నెల 5వ తేదీలోపు లారీ యజమానులు వేతన ఒప్పందం చేయకపోతే నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్డీ నాయకులు దుర్గారావు, గంగారపు కోటయ్య, బుచ్చయ్య, దేవ పాల్గొన్నారు.

'విమర్శిస్తే సహించం'

ఇల్లెందు: సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తే సహించేది లేదని టీఆర్ఎస్వీ జిల్లా కో–ఆర్డినేటర్ పడిదల నవీన్, డివిజన్ అధ్యక్షుడు మెరుగు కార్తీక్ యాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నిరుద్యోగ బస్సు యాత్ర పేరుతో సీఎం కేసీఆర్‌పై, ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలారని అన్నారు. ఆరోపణలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.

రేషన్ షాపుల్లో బయోమెట్రిక్, వేయింగ్ మిషన్లు ప్రారంభం



మిషన్ ద్వారా సరుకుల పంపిణీని ప్రారంభిస్తున్న అంజం రాజు

టేకులపల్లి: రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు తెర దించేందుకు బయోమెట్రిక్, వేయింగ్ మిషన్లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇవి ఇప్పటికే రేషన్ షాపులకు వచ్చాయి. వెంకట్యాతండాలోని రేషన్ షాపులో వీటిని తహసీల్దార్ సరికొండ అంజం రాజు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మండలలోని 21 షాపులకు ఎలక్ట్రానిక్ ఆన్‌లైన్ మెషిన్లను పంపిణీ చేశామన్నారు. లబ్ధిదారులు వేలి ముద్ర వేసిన తరువాతనే సరుకులు ఇస్తారని చెప్పారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8.00 నుంచి మధ్యాహ్నం 12.00, సాయంత్రం 4,00 నుంచి రాత్రి 8.00 గంటల వరకు రేషన్ షాపులు తెరిచి ఉండాయని చెప్పారు. ఈ నిబంధనలను పాటించని డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ఎ.సంతు, శేఖర్, రామ, హేమచందర్, బాలు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

జీఎం కార్యాలయం ఎదుట నేడు ఇఫ్టూ ధర్నా

ఇల్లెందుఅర్బన్: సింగరేణిలోని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో ఈ నెల 3న ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) ఇల్లెందు బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు యాకుబ్‌షావళి, కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియాలోని సివిల్, రైల్వే విభాగం, కోల్ ట్రాన్స్‌పోర్డ్, ఓబీ కార్మికులంతా పాల్గొనాలని కోరారు.

ఈ కల్వర్టు.. యమ డేంజర్

ఇల్లెందుఅర్బన్:

మండలంలోని సుదిమళ్ల పంచాయతీ సత్యనారాయణపురం వెళ్లే రహదారిలోని మూలమలుపు వద్దనున్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. దీనికి ఇరువైపులా రక్షణ గోడలు శిథిలమయ్యాయి. రాత్రి వేళ ఈ మార్గంలో వెళ్లే వాహన చోదకులు ఈ మలుపులోని కల్వర్టు వద్ద ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది. కల్వర్టుకు రక్షణ గోడలను పునర్నిర్మించాలని పంచాయతీ అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



నంద్యాతండాలో వేడుకలు

టేకులపల్లి: మండలంలోని బద్దుతండా పంచాయతీ నంద్యాతండాలోని గిరిజన ప్రాథమిక పాఠశాల మంగళవారం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసీ) చైర్మన్ బి.లింగానాయక్ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచారు. బడి పిల్లలు కేరింతలు కొట్టారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు(హెచ్‌ఎం) రాళ్ళబండి రామకృష్ణ రాజు, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు బన్సీలాల్, వీరన్న, గంగారావు, జాంబు, ఈర్యా, దస్రు, మంగీలాల్, బాలా, అశోక్‌కుమార్, లక్ష్మణ్, పడ్తియా తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ముప్పు

పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్న స్మార్ట్ ఫోన్లు
తగ్గుతున్న మానసిక స్థైర్యం, చిన్నారుల్లో దృష్టిలోపం
వ్యసనంగా మారి పెడదోవ పడుతున్న యువత



వైరారూరల్:

స్మార్ట్‌ఫోన్ల వినియోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. స్మార్ట్‌ఫోన్ ఉంటే ప్రపంచం మొత్తం చేతుల్లో ఉన్నట్లే. నెట్ బ్యాంకింగ్, ఆన్‌లైన్ షాపింగ్, గేమ్స్, ట్రైన్, బస్ టికెట్ల రిజర్వేషన్.. ఇలా ఎన్నో సౌకర్యాలను అరచేతిలో పెట్టింది. అయితే నష్టాలు కూడా అదేస్థాయిలో ఉన్నాయి. స్మార్ట్ ఫోన్ ఎక్కువగా వినియోగిస్తున్న విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్నారని, పరీక్షల సమయంలో రీడింగ్ పవర్ తగ్గుతోందని, మతిమరుపు వస్తోందని నిపుణులు చెబుతున్నారు. యువత పెడదోవ పట్టేందుకు స్మార్ట్ ఫోన్లలో లభ్యమవుతున్న కొత్త కొత్త యాప్స్ కూడా కారణమవుతున్నాయి.

బంధాలు మరింత దూరం..

ఆధునిక కాలంలో ఇప్పటికే బంధాలకు, బంధుత్వాలకు ప్రాధాన్యం తగ్గిపోయింది. అనురాగం, ఆప్యాయతలకు దూరమవుతూ ఏ కుటుంబానికి ఆ కుటుంబమే అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. స్మార్ట్ ఫోన్ రాకతో కుటుంబ సభ్యుల మధ్య కూడా ఎడబాటు పెరుగుతోంది. సెలవురోజుల్లో కుటుంబమంతా కబుర్లు చెప్పుకునే గంట, అరగంట వ్యవధిలో కూడా చేతిలో స్మార్ట్‌ఫోన్లు దర్శనమిస్తున్నాయి. రెండు, మూడు మాటలు మాట్లాడడం.. ఆ తర్వాత 'స్మార్ట్' ప్రపంచంలోకి వెళ్లిపోవడం జరుగుతోంది. స్నేహితులను కలిసినప్పుడుగానీ, ప్రయాణాల్లోకానీ ఫోన్ తప్ప మరో ధ్యాస లేకుండా పోతోంది. కనీసం ముచ్చట్లు చెప్పుకునే పరిస్థితి కూడా లేదు. నలుగురు సభ్యులు ఉన్న ఇంట్లో కనీసం మూడు స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయి. వినియోగం.. వ్యసనంగా మారుతోంది.

ప్రమాదమే..

కాలంతో పాటు ప్రయాణం చేయాలనే భావనతో అందరూ స్మార్ట్‌ఫోన్ల వైపు అడుగులు వేస్తున్నారు. కానీ దాని వల్ల కలిగే నష్టాలు, సమస్యలు గ్రహించలేకపోతున్నారు. ఇంట్లో పిల్లలు అన్నం తినకుండా మారాం చేసే సమయంలో స్మార్ట్ ఫోన్లు చేతికి ఇచ్చి వారిని అదుపు చేస్తున్నారంటే ఆ ఫోన్లు ఎంత ప్రభావితం చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. పిల్లలు నిత్యం ఫోన్లలో గేమ్స్ ఆడుతుంటారు. ఐదు, పది నిమిషాలయితే ఫర్వాలేదు. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన చిన్నారులు అదే పనిగా 'స్మార్ట్' లోకంలో మునిగిపోతున్నారు. స్నాక్స్ అడగడం మానేసి అమ్మ.. ఫోన్ అనే స్థాయికి వచ్చేస్తున్నారు.

అనర్థాలు జరుగుతున్నా..

ఈ ఫోన్ల వినయోగం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నా ఇంట్లో వారే పిల్లలకు ట్యాబ్‌లు కొనుగోలు చేసి అందులో గేమ్స్‌ను ఆప్‌లోడ్ చేసి ఇస్తున్నారు. పలు రకాల గేమ్స్ అందుబాటులో ఉండడం అవి ఆడుతుండడంతో పిల్లల్లో మానసిక స్థైర్యం కోల్పోతున్నారు. స్కూలు, ట్యూషన్లతో సమయం సరిపోయే చిన్నారులకు గంట, అరగంటో సమయం దొరికినా, ఆదివారమైనా వీధుల్లో కెళ్లి ఆడుకునేవారు. స్మార్ట్ ఫోన్ వచ్చాక ఆ పరిస్థితి కూడా లేకుండా పోయింది. మూడేళ్ల వయసు నుంచే పిల్లలు స్మార్ట్‌ఫోన్లకు అలవాటు పడుతుండడం గమనార్హం.

యువత పెడదోవ..

స్మార్ట్ ఫోన్లు వినియోగించుకునే వారిలో అత్యధికులు యువతీ యువకులే. ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చేసే విద్యార్థులకు స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా మారిపోయింది. ఆన్‌లైన్ షాపింగ్, కొనుగోళ్లతో యువత దీనిపై మరింత ఆధారపడుతోంది. ఇది లాభదాయకమే అయినా.. యువత లోకజ్ఞానాన్ని కోల్పోతోంది. ఉపయోగపడే యాప్స్‌తో పాటు అనర్థాలు కలిగించే యాప్స్ కూడా అందుబాటులో ఉంటున్నాయి. దీంతో పెడదోవ పట్టేందుకు కూడా కారణమవుతోంది. స్మార్ట్‌ఫోన్ల సోషల్ మీడియా మరింత విస్తృతంగా మారిపోయింది. రాత్రి, పగలు తేడాలేకుండా సోషల్ మీడియాలో 'స్మార్ట్' చాటింగులకే యువతీ యువకులు అధిక సమయం కేటాయిస్తున్నారు. ఫలితంగా ఒంటరితనానికి గురువుతున్నారు. ఇది నిర్ణయాత్మక శక్తిని నశింపజేసే అవకాశం ఉంది. స్మార్ట్ ఫోన్ ద్వారా వచ్చే కాంతి వల్ల దృష్టి లోపం కూడా కలుగుతోందని వైద్యులు తెల్చి చెబుతున్నారు.

మెదడుపై రేడియేషన్ ప్రభావం



ఎక్కువ శాతం యువత హెడ్‌ఫోన్స్‌ను వినియోగిస్తున్నారు. వీటి ప్రభావాన్ని మెదడుపై చూపిస్తుందని, మైగ్రేన్, తలనొప్పి వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. పలువురు హెడ్‌ఫోన్ పెట్టుకుని బైక్‌లపై ప్రయాణిస్తూ ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా లేకపోలేదు.

మూడేళ్ల నుంచే..

ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో పట్టణ కేంద్రాల్లో స్మార్ట్‌ఫోన్ల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. పలు సంఘటనలపై కేసులు కూడా నమోదయ్యాయి. నిపుణుల సూచనల ప్రకారం మూడో ఏట నుంచే చిన్నపిల్లలు స్మార్ట్ ఫోన్లకు ఎక్కువగా అలవాటు పడుతున్నారు. పది నుంచి పద్నాలుగు లోపు వయస్సున్న విద్యార్థులు ఫోన్లకు సమయం ఎక్కువగా కేటాయిస్తున్నారు. ఇక పదోతరగతి దాటిన విద్యార్థులు ఏకంగా స్మార్ట్‌ఫోన్ తమకు సొంతంగా ఉండాలనే భావనకు రాగా తల్లిదండ్రులు సైతం దీనికి అంగీకరిస్తున్నారు. నిపుణుల అంచనా ప్రకారం ప్రతి వందమందిలో 70 మంది స్మార్ట్‌ఫోన్లే కలిగి ఉంటుండగా రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరగనుంది.

మంచి.. మాట.. లేదండోయ్...

కుటుంబ సభ్యులు మొత్తం ఏదైనా పండగలకు కలుసుకుంటే పలు విషయాలపై చర్చించుకొనే వారు. కానీ ఇప్పుడు నలుగురు కలిసినా.. ప్రయాణం చేస్తున్నా ఒకట్రెండు నిమిషాల మాటలకు మంచి పరిమితమతున్నారు. వెనువెంటనే ఫోన్ తీయడం అసంకల్పిత ప్రతీకారచర్యగా మారిపోయింది. చివరకు ఉదయం వ్యాయామానికి వచ్చేవారు సైతం చేతిలో ఫోన్ లేకుండా రావడంలేదు.

శృతిమించితే.. భవిష్యత్ ఆందోళనకరం..



సూపర్‌బజార్(కొత్తగూడెం): స్మార్ట్ ఫోన్ ఎక్కువగా వినియోగిస్తే పిల్లల భవిష్యత్ ఆందోళనకరంగా మారుతుంది. మెదడుపై తీవ్ర ప్రభావం చూపితే రోగ నిరోధక శక్తి తగ్గిపోతుంది. రక్తప్రసరణలో మార్పులు వస్తా యి. మెదడు ఎదగకుండా సింక్ అయ్యే ప్రమా దం కూడా పొంచి ఉంది. తదేకంగా స్మార్ట్ ఫోన్లను చూడటం వల్ల కంటిలోని రెటీనా దెబ్బతింటుంది. క్రమక్రమంగా కంటి చూపుపై కూడా ప్రభావం చూపుతుంది. మహిళల్లో గర్భసంచిపై ప్రభావం పడుతుంది. చిన్నపిల్లలు పొట్టమీద పెట్టుకుని స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తుండటం వల్ల రేడియేషన్ ప్రభావంతో భవిష్యత్తులో అండాల విడుదల ఆగిపోయి సంతానోత్పత్తిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అతిగా వినియోగిస్తే బ్రెయిన్ ట్యూమర్, కేన్సర్, ఫిట్స్ తదితర రోగాల బారిన పడే అవకాశం కూడా లేకపోలేదు. చెవిలోని కర్ణభేరి కూడా దెబ్బతిని చెవుడు రావొచ్చు. ఇయర్‌ఫోను వా డటం వల్ల కొంతమాత్రమే ఉపశమనం ఉం టుంది. సంతానోత్పత్తిపై రేడియేషన్ ప్రభావం కారణంగా మనిషి ఎదుగుదల కుంచించుకుపోతుంది. మేధాసంపత్తి కూడా స్మార్ట్ ఫోన్ల వాడకం వల్ల తగ్గుతుంది. చిన్నపిల్లలకు అన్నం తినేటప్పుడు లేదా ఇతర తినుబండారాలు పెట్టేటప్పుడు సెల్‌ఫోన్లు ఓపెన్‌చేసి చందమామ పాటలు, కార్టూన్ వీడియోలు చూపించడాన్ని తల్లిదండ్రులు మానుకోవాలి.

–డాక్టర్ శంకర్ నాయక్, ఎంఎస్ సర్జన్, కొత్తగూడెం

మతిమరుపు వస్తుంది..



పిల్లలు నిత్యం స్మార్ట్‌ఫోన్లలో గేమ్స్ ఆడుతుంటారు. దీని ద్వారా మెదడుకు క్యాలికేషన్ శక్తి తగ్గిపోతుంది. చదువు సామర్థ్యం తగ్గడంతో పాటుగా మతిమరుపు వస్తుంది. ఫోన్లలో ఉండే కాంతి కళ్లల్లో పడుతుండడంతో దృష్టిలోపం వస్తుంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పిల్లలను స్మార్ట్‌ఫోన్లకు దూరం ఉంచాలి.

–డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా

ఎక్కువగా స్మార్ట్‌ఫోన్లే అడుగుతున్నారు



గతంలో కీబోర్డు ఫోన్లు ఎక్కువగా అమ్ముడయ్యేవి. టచ్ ఫోన్లు అడిగే వారు అరుదుగా ఉండేవారు. కానీ ఇప్పుడు అందరూ స్మార్ట్ ఫోన్లతో పాటుగా కొత్త ఫీచర్ ఫోన్లను అడుగుతున్నారు. ఎవరూ షాపుకు వచ్చిన సుమారు రూ. 7 వేల పైధర ఫోన్లను అడుగుతున్నారు. లేదంటే ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తున్నారు.

–అనుమోలు రాకేష్, సెల్‌ఫోన్ షాపు యాజమాని

ఫోన్లు ఇస్తేనే అదుపులో ఉంటున్నారు



పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన వెంటనే ఫోన్ కోసం వెతుకుతున్నారు. ఫోన్లలో గేమ్స్‌ను డౌన్‌లోడ్‌లు చేసి మరి ఆడుతున్నారు. వద్దంటే మారాం చేస్తున్నారు. అన్నం కూడా తినడం లేదు. తప్పని పరిస్థితుల్లో ఇవ్వాల్సివస్తోంది.

–మామిడాల కవిత, గృహిణి, వైరా

నష్టమే ఎక్కువ



ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉంటోంది. చిన్నపిల్లలు, యువకులు అడిక్ట్ అయిపోతున్నారు. గంటల తరబడి అదేలోకంలో ఉంటున్నారు. ఇలాగే కొనసాగితే కలివిడితనం లేక ఒంటరితనానికి గురవుతారు. స్కిల్స్ కూడా పడిపోతాయి. కేవలం సమాచారం కోసం మాత్రమే ఈ ఫోన్లను వినియోగించుకోవాలి.

–బి.ప్రగతి, గృహిణి, పాల్వంచ

నియంత్రణ ఉండాలి



ఒకప్పుడు ఏదైనా వస్తువును కొనుగోలు చేయాలంటే దూరప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఏది కావాలి అనుకున్న పలు రకాల యాప్స్ అందుబాటులో ఉంటున్నాయి. ఆన్‌లైన్ చేసుకుంటే అవి మన వద్దకే వస్తున్నాయి. అయితే స్మార్ట్ ఫోన్లతో నష్టాలు కూడా ఉన్నాయి. ఎంత మేరకు అవసరమో అంతే వాడుకోవాలి.

–కట్ల పూజిత బీటెక్ విద్యార్థిని, వైరా

ఎక్కువగా వినియోగించొద్దు..



ఒకప్పుడు పరీక్ష ఫలితాలు వస్తే నెట్ సెంటర్‌కు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఫోన్‌లోనే తెలుస్తున్నాయి. టికెట్ రిజర్వేషన్, బ్యాంకింగ్ కోసం ఫోన్లు వినియోగిస్తున్నాం. గూగుల్ మ్యాప్ ద్వారా అడ్రస్ కూడా తెలుసుకోవచ్చు. కానీ స్మార్ట్‌ఫోన్‌లో సినిమాలు చూసినా, ఎక్కువ సేపు చాటింగ్ చేసినా నష్టం తప్పదు.

– కె లక్ష్మీప్రసన్న, బీటెక్ విద్యార్థిని, సిరిపురం

చదువుపై ప్రభావం



ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు లేకుండా ఉండలేని పరిస్థితి. ఫోన్లలో ఉండే యాప్స్ స్నేహితులను దగ్గరికి చేస్తుంది. స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలోని ఏ సమాచారమైనా తెలుసుకోవచ్చు. కానీ గంటల తరబడి వినియోగించడం వల్ల విలువైన సమయం వృథా అవుతుంది. చదువుపై ప్రభావం పడుతుంది. ఆరోగ్యం దెబ్బతింటుంది.

–వి గోపాలకృష్ణ బీటెక్ విద్యార్థి, వల్లాపురం



మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న ఖమ్మం జట్టు

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీ ప్రారంభం

లీగ్‌లో వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి శుభారంభం

ఖమ్మంస్పోర్ట్స్: రాష్ట్రస్థాయి సీనియర్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న ఈ పోటీలను ముఖ్య అతిథులు విచ్చేసిన ఖమ్మం రూరల్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్మాన్ ఐజాక్ ప్రారంభించారు. తొలుత స్వర్గీయ సీనియర్ కోచ్, మాజీ శాట్స్ డీడీ జుజ్జూరి సారయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏసీపీ పి.నరేష్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల నిర్వహణకు పోలీస్‌శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. బాస్కెట్‌బాల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నార్మన్ ఐజాక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడల కోటాను పెంచి మరింత ప్రోత్సహించాలన్నారు. అనంతరం క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించి పోటీలను ఆరంభించారు. కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.రమణయాదవ్, వరంగల్ జిల్లా కార్యదర్శి ములంగి ప్రతాప్‌రెడ్డి, ఖమ్మం నగర సీఐలు రాజిరెడ్డి, నాగేంద్రచారి, కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు.

తొలిరోజు ఫలితాలు..

వరంగల్–నిజామాబాద్‌పై 71–46 పాయింట్ల తేడాతో.. రంగారెడ్డి–నల్లగొండపై 85–48 తేడాతో.. ఖమ్మం–మహబూబ్‌నగర్‌పై 46–43 తేడాతో విజయం సాధించాయి.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఏసీపీ నరేష్‌రెడ్డి



మాజీ బాస్కెట్‌బాల్ కోచ్ జుజ్జూరి సారయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నటిస్తూ.. ఆడుతున్నా..

సినీ నటుడు, బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు అరవింద్‌కృష్ణ



ఖమ్మంస్పోర్ట్స్: జాతీయస్థాయి క్రీడాకారుడిగా ఉండగానే అనుకోకుండా సినీరంగంలో అవకాశాలు వచ్చాయని, దీంతో ఆ రంగంలో కూడా రాణిస్తున్నానని అరవింద్‌కృష్ణ అన్నారు. మంగళవారం ఆయన సాక్షితో మాట్లాడారు. 'బాస్కెట్‌బాల్లో జూనియర్ విభాగంలో బంగారు పతకం సాధించాను. నాటి నుంచి బాస్కెట్‌బాల్ ఆడుతూ సీనియర్ విభాగంలో పాల్గొని ప్రతిభ చూపాను. ఇదే సమయంలో సినీ రంగంలో అవకాశాలు రావడంతో వదులుకోకుండా నటిస్తున్నాను. ఇప్పటివరకు ప్రేమమ్ సినిమాలో చేసిన క్యారెక్టర్ మంచి గుర్తింపు తెచ్చింది. అప్పటి నుంచి అవకాశాలు వస్తూనే ఉన్నాయి. ఏమాత్రం కొద్ది సమయం దొరికినా బాస్కెట్‌బాల్ ఆడేందుకు ప్రయత్నిస్తున్నాను' అని వివరించారు. బాస్కెట్‌బాల్లో ప్రతిభ చూపి, ఉత్తమ క్రీడాకారుడిగా ఎదిగేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో బాగా ఆడి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవుతానని ధీమా వ్యక్తం చేశారు.